
వరంగల్ ప్రభాతవార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 24, మే 2024 | 16 పేజీలు


# ఉచిత బస్సు తుస్సు




2వపేజీలో

**ఉద్యోగులపై లాఠీచార్జ్ హేయం**

**వడ్లు కొనలేని చేతకాని ప్రభుత్వం**

**ఓరుగల్లు బిడ్డల పౌరుషం చూపాలి**

**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**

**మాజీ మంత్రి తన్నీరు హరిష్‌రావు**

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకే ఒక హామీ ఉచిత బస్సు అమలైందని.. అది కూడా తుస్సు అయిందని మాజీ మంత్రి తన్నీర్ హరీష్‌రావు ఆరోపించారు. మహిళలకు

# ఇక స్థానిక సమరం



వివరాలు 2లో..

**పల్లెపోరుపై ఫోకస్**

**అందరి చూపు స్థానిక సంస్థల ఎన్నికల వైపు**

**ముందు జడ్పీటీసీ, తర్వాత సర్పంచుల ఎన్నికలు**

**ఊహాలోకంలో ఆశావాహులు**

**ఎమ్మెల్యేల ప్రసన్నం కోసం లోకల్ నాయకుల ప్రయత్నాలు**

**ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కష్టపడ్డ వారికే అవకాశాలు?**

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల ముగిసిన నేపథ్యంలో ఇప్పుడు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల వైపు దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగియగా, త్వరలో మండల పరిషత్, జిల్లా పరిషత్.. ఆ తర్వాత మునిసిపల్ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో గల్లీ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అంతో ఇంతో పేరున్న ఆయా పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి దిగాలని ఆశిస్తున్నారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలో అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయించి గెలిపించుకుంటామని అధికార పార్టీ నేతలతో పాటు మిగతా పార్టీల నాయకులు సైతం ఇప్పటికే హామీలు ఇచ్చారు.

**ప్రధాన పార్టీల్లో గట్టిపోటీ..**

ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో గ్రామ, మండల స్థాయి కష్టపడిన ఆయా పార్టీల నాయకులు ఇప్పుడు తమ లక్ష్యమంతా స్థానిక సంస్థల్లో పోటీ చేయడమే లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో సర్పంచుకు పోటీ విషయంలో ఈసారి గట్టిపోటీ కనబడుతుంది. మూడు ప్రధాన పార్టీల మద్దతు, స్వతంత్రంగా బరిలో నిలవాలనుకునే వారు





2లో..

# భద్రకాళి దేవస్థానంలో భూకుంభకోణం..?

**మేడారం, ప్రభాతవార్త :**

భద్రకాళి దేవస్థానంలో పనిచేస్తూ పదవి విరమణ చేసిన ఓ అధికారి కుంభకోణానికి పాల్పడిన అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతలకు నిత్యం కొలువులో ఉండే పూజార్లకు 1993లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1000 గజాల భూమిని కేటాయించింది. వరంగల్‌లోని సెంట్రల్ జైలుకు ఎదురుగా ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో ఈ స్థలం కేటాయించి పూజార్లకు తెలిపారు. అనివార్య కారణాలలో పూజారులు ఆలస్యం చేశారు. 2021లో తెలంగాణ ప్రభుత్వం పూజార్లకు కేటాయించిన భూమిలో భవనం నిర్మించి కార్మిక భవనంగా ప్రారంభించారు. అట్టి భవనంపై భద్రకాళి దేవస్థానంలో పనిచేస్తున్న రిటైర్డ్ అయిన ఉద్యోగి హస్తగతం తీసుకున్నారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో మేడారం పూజార్ల

# రైల్వే కోల్ కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్




- రామగుండం నుంచి మణుగూరు వరకు నిర్మాణం
- సింగరేణి గనుల విస్తరించిన ప్రాంతాలను కలుపుతూ రైల్వే లైను

2లో..

**భూపాలపల్లి, ప్రభాతవార్త**

సింగరేణి గనులు విస్తరించిన ప్రాంతాలను కలుపుతూ పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వరకు రైల్వే స్టేషన్ల మధ్య కోల్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 207.80 కిలోమీటర్ల మేర నూతనంగా బ్రాడిగేజ్ నిర్మించాలని, అందుకు తక్షణమే పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భూసేకరణ చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులను రైల్వే మంత్రిత్వ శాఖ

# ప్రజల నెత్తిన భస్మాసుర 'హస్తం'

**ప్రజల జీవితాలు పెనం నుంచి పొయ్యిలో పడ్డది..!!**

**రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోంది**

**వందరోజుల్లో అన్న హామీలు నెరవేర్చకుండా నమ్మక ద్రోహం**

**ప్రశ్నార్థకంగా మారనున్న తెలంగాణ పరిస్థితి**

**కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి**



9పేజీలో



3 పేజీలో

# జూదరుల అడ్డ... వరంగల్ గడ్డ..

- పెట్రేగిపోతున్న చట్టవ్యతిరేక కార్యకలాపాలు
- పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్న రిసార్టులు
- నిద్రమత్తులో నిఘా యంత్రాంగం, కట్టడి చేయడంలో విఫలం
- తూ..తూ..మంత్రంగా గ్రామీణ ప్రాంతాల్లో తనిఖీలు

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :** జూదం కారణంగా కురుక్షేత్రం వంటి మహాయుద్ధాలు జరిగి రాజ్యాలే కూలిపోయిన సంగతి

# రైల్వే కోల్ కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజి తరువాయి :**

ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**అంచనా వ్యయం రూ.2911 కోట్లు.......**

మణుగూరు నుంచి రామగుండం వరకు రైల్వే కారిడార్ పనులను చేపట్టుటకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ అంచనా వ్యయం కింద రూ.2911 కోట్లు ఖర్చు అవుతుందని నిర్ణయించింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టగా ముందుకు సాగలేదు. తదనంతరం బొగ్గు రవాణాను దృష్టిలో ఉంచుకొని తెలుగు రాష్ట్రాల విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వం ఆయా రాష్ట్రాల కింద నిధులను భరించేందుకు ముందుకు రాకపోవటంతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవటంతో ఎట్టకేలకు కేంద్రం చొరవ చూపింది. సరకు రవాణాకు మంచి మార్గం కావటం, ఆర్థికంగా లాభసాటిగా ఉంటుందన్న అంచనాలతో ప్రాజెక్టు వ్యయంను కేంద్రం భరించేందుకు సిద్ధం అయింది. ఈ నిర్ణయానికి ప్రధాని కార్యాలయం గత ఏడాది ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రాజెక్టు ప్రాథమిక పనులకు కేంద్ర ప్రభుత్వం గత వార్షిక బడ్జెట్‌లో రూ. 10 కోట్లను కేటాయించింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 1112 కోట్లు కాగా ఇప్పుడు రూ. 2911 కోట్లకు పెరిగింది.

**తగ్గనున్న బొగ్గు రవాణా వ్యయం.......**

తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న 26 భూగర్భ గనులు, 20 ఉపరితల గనుల ద్వారాఏటా 65 నుంచి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతోంది. సింగరేణి సంస్థ ప్రతి ఏటా వందల కోట్లను కేవలం బొగ్గు రవాణాకే వెచ్చిస్తోంది. ప్రస్తుతం బల్లార్షా నుండి ఖమ్మం ప్రాంతంకు కాజీపేట మీదుగా 349 కిలో మీటర్ల రైల్వే మార్గం ఉంది. రామగుండం నుంచి మణుగూరు వరకు రైల్వే లైను నిర్మిస్తే దాదాపు 142 కిలో మీటర్ల దూరం తగ్గటంతో పాటు బొగ్గు రవాణ వ్యయం పెద్ద ఎత్తున తగ్గుతుందని అంచనా వేశారు. అంతే కాకుండా ఈ రైలు మార్గం ఏర్పాటు చేయటం ద్వారా కాళేశ్వరం, రామప్ప, మేడారం, కోటగుళ్ళు, మంథని వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు, లక్నవరం చెరువు, బోగత జలపాతం వంటి జల పర్యాటక ప్రదేశాలు అనుసంధానం అవుతాయి. రామగుండం, భూపాలపల్లి, ములుగు, మణుగూరు వంటి ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును సైతం తక్కువ వ్యయంతో రవాణా చేయవచ్చని అధికారులు అంచనా వేశారు.

**పాతికేళ్ల ప్రతిపాదనకు మహర్దశ........**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ నుంచి మంథని, భూపాలపల్లి, ములుగు మీదుగా మణుగూరు వరకు రైల్వే లైను నిర్మాణం కోసం 1999లోనే ప్రతిపాదించారు. ప్రతిపాదనలకే పరిమితమైన రైల్వే లైను విషయం పాతికేళ్ల అనంతరం కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్యరూపంకు తీసుకువచ్చింది. ఈమేరకు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భూసేకరణ చేపట్టడం కోసం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయటంతో వారం రోజుల్లో రైల్వే ఇంజనీరింగ్ విభాగం సర్వే పనులు చేపట్టి సాధ్యాసాధ్యాలను రైల్వే అధికారులకు నివేదిస్తుంది. అనంతరం భూసేకరణ చేపట్టి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో నూతనంగా రైల్వే లైను రావటం వలన ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు భావిస్తున్నారు.

# ఉచిత బస్సు తుస్సు

**మొదటి పేజి తరువాయి :**

ఉచిత బస్సు హామీ అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి బకాయిలు చెల్లించకుండా తస్సుమందని విమర్శించారు. మాజీ మంత్రి దయాకర్‌రావు ఆధ్వర్యంలో వరంగల్‌లో గురువారం జరిగిన వర్ధన్నపేట నియోజకవర్గస్థాయి పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. పట్టభద్రుల బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతాంగాన్ని నిలువునా మోసం చేసిందని, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ అమలు చేయడం విస్మరించిదన్నారు. విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నారాయణ ఖేడ్‌లో ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయడం సిగ్గుచేటన్నారు. వడ్లకు బోనస్ ఎగ్గొట్టిన కాంగ్రెస్‌కు రైతు బిడ్డలు బుద్ధి చెపాలని పిలుపునిచ్చారు. అలాగే కరెంట్, రిజిస్ట్రేషన్ ఫీజు, భూముల ధరలు పెంచే యోచన చేస్తుందన్నారు. వీటిపై తీన్మార్ మల్లన్న ప్రశ్నించకుండ గొంతు ఎందుకు మూగబోయిందని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతు రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు ఓటు వేయాలని కోరారు.

**బీజేపీకి వాత పెట్టాలి..**

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిన బీజేపీకి వాత పెట్టాలని సూచించారు. తెలంగాణ నీళ్ల కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించాలని బీజేపీ కుట్రలు చేస్తుంటే కాంగ్రెస్ వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. తెలంగాణ చిహ్నం నుంచి కాకతీయ తోరణం తొలగించాలని కుట్రలు చేస్తున్నారని, ఓరుగల్లు బిడ్డల పౌరుషం చూసి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

**తీన్మార్ మల్లన్న బ్లాక్ మెయిలర్..**

కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గతంలో ఉన్నట్లు ఇప్పుడు లేదని, అతనొక బ్లాక్ మెయిలర్ అని మాజీ మంత్రి దయాకర్‌రావు ఆరోపించారు. కానీ, మన అభ్యర్థి రాకేష్‌రెడ్డి బిట్స్ పిలానిలో చదువుకున్న ఉన్నత విద్యావంతుడని తెలిపారు. రాకేష్‌రెడ్డిని గెలిపించుకుంటే మన ప్రాంతానికి గౌరవం పెరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌కుమార్, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, రసమయి బాలకిషన్, నాయకుడు ఇండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేరుతో ఫేక్ మెసేజ్‌లు

**-మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు, రెస్పాండ్ కావద్దు**

**-వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ ప్రావీణ్య**

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేరుతో సైబర్ నేరగాళ్ల ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్ల యత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగ్‌లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ +94776414080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్ షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మెసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ ప్రావీణ్య తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్ బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రావీణ్య ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.



## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సీపీ

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రతను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూమ్‌లు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. సిపి వెంట ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ ఉన్నారు.



## భద్రకాళి దేవస్థానంలో
# భూకుంభకోణం..?

**మొదటి పేజి తరువాయి :**



పూజార్ల సంఘం ప్రెసిడెంట్ సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు వెళ్ళి నిలదీశారు. ఈ వ్యవహారం బెడిసి కొడితే కోట్లు విలువ చేసే భూమి, భవనం, చేజారిపోతుందని పథకం వేసి ఇప్పటి ప్రభుత్వం దృష్టికి రాకుండా తెరచాటు రాజకీయం చేసినట్లుగా తెలిసింది. పలుకుబడి, పేరు గాంచిన ఒక మంత్రిని సంప్రదించి దేవాదాయ శాఖ కమీషనర్, డిప్యూటీ కమీషనర్‌లపై ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ విషయం కాస్తా భద్రకాళీ దేవస్థానంలో పనిచేస్తున్న ఓ అధికారి ద్వారా మేడారం పూజార్లకు తెలిసింది. దీంతో పూజార్లు అప్రమత్తం అయ్యారు.

**-మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్ ప్రభుత్వం వినతి**

తమకు కేటాయించిన 1000 గజాల భూమికి చెల్లించాల్సిన డబ్బును తాము ఇస్తామని మేడారం పూజార్ల సంఘం వెల్లడించింది. కొద్ది రోజుల తరువాత పూజార్లంతా వెళ్ళి ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తెచ్చారు. పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చినట్లు పూజార్లు విలేకర్లకు మంగళవారం తెలిపారు. మేడారం లోని ఆలయ ఆవరణలో ఆ సంఘం ప్రెసిడెంట్ జగ్గారావు ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.ఎట్టి పరిస్థితుల్లోను ఈ భూమిని వదిలిపెట్టే పరిస్థితి లేదన్నారు. కోట్లు విలువ గల భూమిని పెద్దల అండదండలతో రిటైర్డ్ అయిన అధికారి గుప్పిట్లోకి వెళ్ళిందని, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి మన భూమిని దక్కించుకోవాలని విన్నవించారు. పూజార్లు ఇచ్చిన వినతి పత్రం పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మంత్రి, కలెక్టర్ హామీ ఇచ్చినట్లు పూజార్లు తెలిపారు.

**-ఈ నెల 29,30 తేదీలలో మేడారం ఆలయ పూజలు నిలిపివేత**

ఈ నెల 29,30 తేదీలలో మేడారం ఆలయ పూజలను రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు పూజార్లు తెలిపారు. పూజార్లకు కేటాయించిన భూమిని ఒక అధికారి పెద్దల అండతో ఆక్రమించుకోవడం ఇందులో పర్యాటకులు, విశ్రాంతి భక్తులకు కిరాయికు ఇవ్వడం, డబ్బులను సొమ్ము చేసుకోవడం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు సిద్ద బోయిన మునేం దర్, కొక్కెర కృష్ణ, ఆలయ అర్చకులు సిద్దబోయిన అరుణ్ కుమార్, సిద్ద బోయిన అనిల్, వసంతరావు, సిద్దబోయిన స్వామి, కొక్కెర రమేష్, అభ్యు దయ సంఘం సభ్యులు భుజంగరావు, జనార్దన్, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేష్, పూజారులు నర్సింగరావు, సమ్మయ్య, వట్టం సమ్మయ్య, పాపా రావు, సురేందర్, సారలమ్మ పూజారులు కాకా సారయ్య, కాక కిరణ్, కాక శ్యాం, బయ్యక్కపేట సమ్మక్క పూజారులు చందా రఘు పతిరావు, గోపాల్‌రావు, పరమయ్య, కళ్యాణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇక స్థానిక సమరం

**మొదటి పేజి తరువాయి :**

ఆశలు లోకంలో విహరిస్తున్నారు. ఇందుకోసం ఏ పార్టీ మద్దతు ఉంటే తమకు లాభం ఉంటుందనే విషయాలపై ఇప్పటికే అంచనాకు వచ్చి మొన్నటి ఎన్నికలలో కొందరు పార్టీలు కూడా మారారు.

**ఎమ్మెల్యేల ప్రసన్నం కోసం..**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు పార్టీల బీ-ఫారాలు అవసరం ఉండటంతో కొందరు నాయకులు ఇప్పటి నుంచే తమ పార్టీ ముఖ్యులతో ఎమ్మెల్యేలను కలుస్తూ శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో తాము కష్టపడిన తీరును వివరిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యేల ఆశీస్సుల కోసం ఎవరి ప్రయత్నాలను వారు మొదలుపెట్టారు. కొంత మంది ఒక అడుగు ముందుకు వేసి ఎమ్మెల్యేల కార్యక్రమాలలో ముమ్మరంగా పాల్గొంటున్నారు.

**హస్తగతం కోసం..**

పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ చేరారు. వీళ్లలో చాలా మంది పాత కాంగ్రెస్ నాయకులతో పాటు కొత్తగా బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన నాయకులు ఉన్నారు. వలస నేతల, కరుడుగట్టిన కాంగ్రెస్ లీడర్ల మధ్య స్థానిక ఎన్నికలో విభేదాలు తలెత్తకుండా ఇప్పటినుంచే జాగ్రత్త పడుతున్నారు. పంచాయతీ, జడ్పీటీసీ ఎన్నిలకు కలపి ఒకటే సారి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే ప్రత్యర్థులకు చాన్స్ ఉండదని పైగా లోకల్ బాడీలను హస్తగతం చేసుకునేందుకు మార్గం సులువుగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**-46గ్రాముల బంగారం, 5తులాల వెండి**

**-రెండు సెల్‌ఫోన్‌లు, బైక్ స్వాదీనం**

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండాల్య దేవేందర్**

*మహబూబాబాద్,మే23,ప్రభాతవార్త*



అంతర్‌జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేసిన సంఘటన గురువారం మహబూబాబాద్‌లో చోటుచేసుకుంది. సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై ఉపేందర్ సిబ్బందితో పట్టణంలోని ఇల్లందు రోడ్‌లో పూలే జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో ఒక యూనికాన్ బైక్‌పై అనుమానాస్పదంగా వస్తున్న గార్ల మండలానికి చెందిన యుగందర్‌ను ఆపి వాహన కాగితాలు అడుగగా అతని వద్ద ఎలాంటి పత్రాలు లేవు. కాగా అతనిపై గతంలో దొంగతనం కేసు ఉండడంతో అతన్ని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద బంగారం, వెండి వస్తువులు, సెల్‌ఫోన్‌లు ఉండడంతో విచారించగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పలు దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతని వద్ద ఉన్న 46గ్రాముల బంగారం, 5తులాల వెండి, ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకొని అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని డిఎస్పి తిరుపతిరావు రావార్డులతో అభినందించారు.

## గంజాయి విక్రయదారుడు అరెస్ట్

*భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేటికే 5 ఇంక్లయిన్ ఆర్చీ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సీఐ నరేష్‌కుమార్ ఆద్వర్యంలో ఎస్ఐ దాసరి సుధాకర్ మరియు సిబ్బంది వాహనాలను తనిఖీ చేపట్టారు. టిఎస్ 24సి2236 నెంబర్ గల గ్లామర్ బండిపై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతనిని పట్టుకొని విచారించగా అతడి నుండి 1కేజీ 100 గ్రాముల ఎండు గంజాయి లభించగా అతడు కమలాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు నుండి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా నడికూడ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు వద్ద ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు చెప్పగా ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

# జూదరుల అడ్డా వరంగల్ గడ్డా

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :*

మోదటిపేజి తరువాయి



జూదం కారణంగా కురుక్షేత్రం వంటి మహాయుద్ధాలు జరిగి రాజ్యాలే కూలిపోయిన సంగతి పురాణాలు చెపుతున్నాయి. ప్రస్తుత కాలంలో ఎంతో మంది జూదం మత్తులో పడి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు సైతం ఉన్నాయి. గత ప్రభుత్వం జూదరుల ఆగడాలకు అడ్డకట్ట వేసినా ఇటీవల వరంగల్ పట్టణ కేంద్రంలో జూదరులు మళ్ళీ రెచ్చిపోతున్నారనే చర్చ దావణంలా వ్యాప్తిచెందుతుంది. పట్టణ కేంద్రంలోని అపార్టుమెంట్‌లలో, రిసార్టులలో స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుంటే నిఘా వ్యవస్థ మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకుండా తూ .. తూ .. మంత్రంగా గ్రామీణ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వం పేకాట స్థావరాలు, గుడుంబా బట్టీలపై ఉక్కుపాదం మోపి దాదాపు కట్టడి చేయడంలో సఫలీకృతం అయింది. ప్రధాన పట్టణాల్లో, నగరల్లో సైతం పేకాటను నియంత్రించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలు క్రమక్రమంగా తగ్గుతూ వస్తున్నాయనుకున్న తరుణంలో వరంగల్ నగరంలో మళ్ళీ పేకాట స్థావరాలు వెలుస్తున్నాయని బహిరంగంగానే వినపడుతుంది. జూదరులు అడ్డాలుగా పట్టణ కేంద్రాల్లోని అపార్టుమెంట్‌లు, రిసార్ట్‌లలో మకాం పెట్టి విచ్చలవిడిగా పేకాట నిర్వహించి లక్షలు గడిస్తూ అనేకమందిని ఆ ఊబీలో దించి అనేక కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారనే చర్చ పట్టణ కేంద్రంలో జోరుగా సాగుతుంది. వీటిపై డేగ కన్ను వేసి నియంత్రించాల్సిన సంబంధిత శాఖ అధికారులు జూదరులు అదికంగా ఉండే స్థావరాలను వదిలేసి గ్రామీణ ప్రాంతాల్లో తూ ..తూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని నగరవాసులు ఆరోపిస్తున్నారు.

### -పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రిసార్టులు

గతంలో హైద్రాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలోని షామీర్‌పేట, సిద్దిపేట ప్రాంతాలకు దూరంగా పెద్ద పెద్ద విస్తీర్ణంలో 10 ఎకరాలకు పైగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసి గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న రిసార్టులు ఇటీవల వరంగల్ ప్రాంతంలో సైతం పుట్టగొడుగుల్లా వెలుగుస్తున్నాయి. అధికారులు వీరికి వత్తాసు పలుకుతూ అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారని పలు విమర్శలు సైతం లేకపోలేదు. ఎకరం, రెండు ఎకరాలలోపు కూడా రిసార్టులు ప్రత్యక్షమవ్వడం చూస్తుంటే అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. ఇదిలా ఉండగా ఈ రిసార్టులలో పేకాట శిభిరాలతో పాటు అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సైతం నడుస్తున్నాయని సమాచారం. ఇంత జరుగుతున్నా వాటిని అరికట్టే నిఘా వ్యవస్థ అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇదే అదునుగా చేసుకున్న జూదరులు నగరం చుట్టుపక్కల ఉన్న రిసార్ట్‌లతో పాటు నగరంలోని పెద్ద పెద్ద అపార్టుమెంట్‌లలో అడ్డాలను ఏర్పాటు చేసుకుని యద్ధేశ్చగా పేకాట ఆడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

### -నిద్రమత్తులో నిఘా యంత్రాంగం కట్టడి చేయడంలో విఫలం

నగరంలో పెట్రేగిపోతున్న జూదరుల ఆగడాలను అరికట్టాల్సిన నిఘా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, పూర్తిగా కట్టడి చేయడంలో విఫలమవుతున్నారని పలువురు మండిపడుతున్నారు. నగరంలోని అపార్టుమెంట్‌లు, రిసార్టులలో బడా బాబులు ఆడుతున్న పేకాట స్థావరాలను అరికట్టాల్సిన నిఘా యంత్రాంగం గ్రామీణ ప్రాంతాలకే పరిమితం అయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం గ్రామీణ ప్రాంతాల్లో అడపా దడపా తనిఖీలు చేసి వ్యవసాయ బావుల వద్ద ఆడుకుంటున్న చిన్నా చితక పేకాట రాయుళ్ళను పట్టుకుని చేతులు తెలుపుకుంటున్నారని నగర వాసులు మండిపడుతున్నారు. గత రెండు రోజులుగా గ్రామీణ ప్రాంతాల్లోని ధర్మసాగర్ మండలం తాటికాయల, చిలుపూరు మండలంలోని చిలుపూర్ గుట్ట తదితర ప్రాంతాల్లో పేకాట రాయుళ్ళను పట్టుకున్నారు. కానీ ఇలా చిన్నా చితక పేకాట రాయుళ్ళపై కాకుండా బడా బాబులు ఆడుతున్న పేకాట శిభిరాలపై దాడులు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

*చెన్నారావుపేట, మే 23, ప్రభాతవార్త*

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తోట రాజు(40) అనే వ్యక్తి కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడన్నారు. కాగా అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. కుటుంబ కలహాలతో భార్య హైదరాబాద్‌లోనే ఉంటుందన్నారు. ఏళ్లు గడుస్తున్నా భార్య తిరిగి ఇంటికి రావాడం లేదన్నారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాజు గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడన్నారు. స్థానికులు గమణించి వెంటనే నర్సంపేటలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరళించారన్నారు. కాగా ఆరోగ్యం విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడన్నారు. మృతుడి తండ్రి బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

## రాకేష్‌రెడ్డిని శాసన మండలికి పంపించాలి

**-బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు గంట కళావతి**

*పరకాల, మే 23, ప్రభాతవార్త*



ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని శాసనమండలికి పంపించాలని బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు గంట కళావతి అన్నారు. గురువారం పట్టణంలోని 12వ వార్డులో పట్టభద్రులను కలిసి బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విద్యావంతుడు, మేధావి ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డి గెలిస్తే మూడు జిల్లాల్లోని 32మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలకు సమానమని, గత నాలుగు పర్యాయాలు కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ గెలిచిందన్నారు. ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలవబోతుందని, బ్లాక్‌మెయిలర్‌కు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అభ్యర్థి, ప్రజలను బ్లాక్‌మేయిల్ చేసి పైసలు సంపాదించే వ్యక్తిని శాసన మండలికి పంపిస్తే మనందరిని బజారుకు ఈడ్చే పరిస్థితి వస్తుందని, బిజెపి అభ్యర్థి ఎన్నికలలో తప్ప ఏనాడు కూడా కనిపించని అభ్యర్థి అన్నారు. రెండు లక్షల పై చిలుకు ఉద్యోగులు ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల కంటే ఎక్కువ వేతనాలు ఇచ్చి, ఫిట్‌మెంట్ 70 శాతానికి పెంచి, అంగన్‌వాడీలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, హోంగార్డులకు పూర్తి స్థాయిలో సహకరించిన బిఆర్‌ఎస్ పార్టీకి, కేసిఆర్‌కు అండగా ఉండాలన్నారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బజారులో నిలబెట్టాలంటే పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష కేసిఆర్ అన్నారు.

## అమ్మ ఆదర్శ పనులకు త్వరితగతిన పూర్తి చేయాలి

**అడిషనల్ కలెక్టర్ రాదికగుప్తా**

*నడకూడ,ప్రభాతవార్త:*

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హన్మకొండ అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా అధికారులకు సూచించారు. హన్మకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్, ధర్మారం, కౌకొండ పాఠశాలలో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం కోసం చేస్తున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులను త్వరతిగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, డీఈ లింగారెడ్డి, ఎంఈఓ రమాదేవి. ఎంపిఓ అఫ్జల్ అధికారులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**-మల్హర్ లో ఆకస్మిక పర్యటన**

*మల్హర్‌రావు, మే 23, ప్రభాతవార్త*

మండలంలోని కొండంపేట, కొయ్యూర్ గ్రామ శివారు లోని పీవీ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో మరియు తాడిచెర్ల లోని ఎస్సీ కాలనీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులతో కలిసి పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులు మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించిన ఆయన పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. ఎత్తు పల్లాలు లేకుండా పాఠశాల ఆవరణను ఉపాధి హామీ పథకం పనులు చేపట్టి మట్టితో నింపాలని అన్నారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వీలుగా



వాషింగ్ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని ఎంపీడివోను ఆదేశించారు. పనులు వేగంగా జరగాలని పాఠశాల పునఃప్రారంభం నాటికి అన్ని పనులను పూర్తి చేసి పాఠశాలలను ఆహ్లాదకరంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొండంపేట గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించి దాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత, తేమ శాతం పాటించాలని 17 శాతం కంటే తేమ తక్కువ ఉండేలా రైతులు వరిదాన్యం ఎండ బెట్టాలని రైతులకు సూచించారు. అకాల వర్షాలతో సెంటర్లలో వరిదాన్యం తడిసి పోవడం జరిగింది కాబట్టి రైతులు ఎలాంటి అపోహాలకు గురికావద్దని ప్రతి చివరి గింజ వరకు వరిదాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా పివి నగర్ సమీపంలోని బొగ్గులవాగు స్ట్రీమ్ 3 క్రింద గుర్తించిన ఇసుక రీచ్ ను సందర్శించి పేదల ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని స్థానిక తాశిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు, మండల ప్రత్యేక అధికారి అవినాష్, తాశిల్దార్ రవికుమార్, ఎంపీడివో శ్యామ్ సుందర్, పిఆర్ ఏఈలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు

**-చిన్న సమస్యను పెద్దది చేసి ఆందోళన చేయడం హాస్యాస్పదం**

**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న అభివృద్ధిని చూసి, ప్రజల ఆదరణను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ధర్నాలకు దిగజారుతున్నారని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఎంజీఎం ఆసుపత్రి వద్దకు చేరుకొని పలు సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో పేరుకుపోయిన సమస్యలు ఇప్పుడు అభివృద్ధికి ఆటంకాలుగా నిలుస్తున్నాయన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయానికి ప్రధాన కారణం అప్పటి బిఆర్ఎస్ నాయకుల అసమర్థతే అన్నారు. ఆసుపత్రిలో కరెంటు నిలిచినా జనరేటర్ల సహాయంతో ఆసుపత్రి సేవలు కొనసాగాయని అయినప్పటికి కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నట్లు నటించడం హాస్యస్పదమన్నారు. ఉన్న ఎంజీఎం ఆసుపత్రిని పట్టించుకోని మీరు కమీషన్ల కోసం వరంగల్ నగరంలో ప్రఖ్యాతి గాంచిన సెంట్రల్ జైలును కూలగొట్టి వాటి పత్రాలను మహారాష్ట్రలో తాకట్టు పెట్టి వేల కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల్లో లబ్ధి చేకూరడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం దొంగనాటకాలు ఆడుతున్నారన్నారు. మీరు గత పదేళ్లలో చేసిన హామీలను ఎలా నేరవేర్చారో, ఏం అభివృద్ధి చేసారో ప్రజలకు తెలియదా? తెలియనిది మిమ్ములను గద్దె దింపారా అన్నారు. ప్రజలు విజ్ఞులు వారికి తెలుసు అని అన్నారు. ఎంజీఎం రిటైర్మెంట్ ప్రొఫేసర్లు తప్ప రిక్రూమెంట్ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, రాములు, మామిండ్ల రాజు, చీకటి శారద, ఆననాద్, జిల్లా ఓబిసి డిపార్టుమెంట్ ఛైర్మన్ బొమ్మతి విక్రం, మాజీ కార్పొరేటర్లు పుప్పాల ప్రభాకర్, వీరగంటి రవీందర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, మహ్మద్ సమాద, గన్నారపు సంగీతకుమార్, గొల్కొండ సాంబయ్య, డాక్టర్ శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి రిటైర్డ్ అండ్ వీఆర్ఎస్ కార్మికులను ఆదుకోండి

**-ముఖ్యమంత్రికి కార్మికుల విజ్ఞప్తి**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

ఆర్టీసి రిటైర్డ్ అండ్ వీఆర్ఎస్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి నుండి రిటైర్ అయిన కార్మికులకు అదేరోజు ఇవ్వాల్సిన గ్రాజ్యూటి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఒక్కొక్కరికి సుమారు పది లక్షల కంటే తక్కువ రాదు. ఆ డబ్బుల గురించి ఎదురుచూస్తున్నారన్నారు. పాత బాకీలు తీర్చేయడం గాని పిల్లల పెళ్ళిళ్లకు అయిన బాకీ తీర్చడం గానీ, ఆరోగ్య సమస్యలకు గానీ, పిల్లలపై చదువులకు గాని ఉపయోగపడుతాయని ఎదురుచూపులు. కట్టిన ఇంటికో కట్టుకోవాల్సిన ఇంటికో ఉపయోగపడుతాయని ఆశ. ప్రభుత్వం మహాలక్ష్మి డబ్బుల రూపాలు బకాయి లేకుండా ఆర్టీసికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్వయానా చెప్పినా మరి మా డబ్బులు ఇవ్వకపోవడంపై కారణమేమిటో దయచేసి ఆర్టీసి అధికారులారా ఈడీ గార్లు, ఎఫ్ఏ మీరందరూ కూడా త్వరలోనే రిటైర్ కాబోయే పెద్దలే. కావున ఆలోచించి గ్రాజ్యూటీ డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు. 2021 డిసెంబర్ నుండి రిటైర్మెంట్లు ప్రారంభం కాగా ఇప్పటి వరకు (టీఎల్‌టీ) లీవు, ఎన్కాష్మెంట్ డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇవి కనీసం ఒక్కొక్కరికి మూడు నుండి ఐదు లక్షల వరకు ఇవ్వాల్సిన డబ్బులు గత మూడు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదన్నారు. దఫ దఫాలుగా ప్రకటించిన డీఏలకు రిటైరైన వారికి ఎలాంటి ప్రయోజనం ఇవ్వలేదు. అప్పటి నుంచి రావాల్సిన డీఏ ఏరియల్స్ డబ్బులు సుమారు ఒక్కొటికి రెండు లక్షలు రావాల్సి ఉందన్నారు. ఇక 2017 పే స్కేల్ 21 శాతంకు సంబంధించిన ఆరియర్స్ రిటైర్డ్ అయిన వారికి జూన్ నెల 2024 నుండి ఇవ్వాల్సింది. అవి కూడా కనీసం ఒక్కొక్కరికి మూడు నుండి ఐదు లక్షల వరకు వచ్చే పరిస్థితి వాటి సంగతి ఏమిటో చూడాలన్నారు. ఇంకా జనవరి 2024 నుండి రిటైర్డ్ అయిన వారికి లాస్ట్ మంత్ శాలరీ, బాండు డబ్బులను ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. వెంటనే కార్మికుల సమ్యలను పరిష్కరించి బిల్లులను చెల్లించాలని వారు కోరారు.

# ప్రధాన పార్టీలకు ఓటు అడిగే అర్హత లేదు

**-ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి తాడిశెట్టి క్రాంతికుమార్**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను తాడిశెట్టి క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హన్మకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్‌లో ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన జరిపి ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో విద్యావంతులైన పట్టభద్రుల ఓట్లతో ఎన్నుకోబడే ఎమ్మెల్సీని నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన వారిని ఎన్నుకోవాలని, ప్రజలకు మౌళిక రంగాలైన విద్య, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక కలిగిన తనను శాసనమండలికి పంపిస్తే ప్రజలపక్షాన పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.కిలుకర శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వీసీ రమేష్‌కు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :*

కేయూ మాజీ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్‌కు పరిపాలన అధికారులు శుభాకాంక్షలు తెలియచేశారు. కేయూకు న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ తీసుకరావడం, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహించడం సెమినార్లు నిర్వహించడం అంతర్గత రోడ్లు వేయడం లాంటివి చేశారన్నారు. తరువాత శాలువాతో సన్మానం చేశారు. డాక్టర్ రాజ్‌కుమార్ డాక్టర్ రణధీర్‌రెడ్డి, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విత్తన తయారీ కంపెనీలు, అమ్మకదారులు రైతులకు గ్యారెంటీ ఇవ్వాలి

**-నకిలీ బ్లాక్ దందాని ఆరికట్టి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి**

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పక్కల రాజబాబు**

*మహాముత్తారం, మే 23, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వరి మిర్చి పత్తి విత్తనాల విషయంలో సంబంధిత అధికారుల సీరియస్ గా పట్టించుకోకపోవడం వలన రైతులు విత్తన నాటిన నుండి పంట చేతికి వచ్చేదాకా అప్పులుచేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని మాలమహానాడు ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పక్కల రాజబాబు అన్నారు. ఇట్టి విషయాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచుకొని దేశానికి అన్నం పెట్టే రైతును అయితే నష్టపోకుండా గట్టి చర్యలు తీసుకుంటే తప్ప రైతుల జీవితాలు



బాగుపడవు ఎన్ని విధాలుగా నష్టపోతున్న రైతు వ్యవసాయాన్ని నమ్ము కుని బ్రతుకుతున్నాడు అలాంటి రైతును కొన్ని విత్తన కంపెనీలు అమ్మకదారులు బ్లాక్ దందాని దృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారు అలాంటి దుకాణాలపై గట్టి చర్యలు తీసుకుంటే తప్ప రైతులకు అందుబాటు ధరలకు విత్తనాలు దొరకవు అనేది నగ్నసత్యం ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు పట్టించుకొని రైతుల పరిస్థితి మెరుగు పడేలా కృషి చేయాలన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్‌పై వేసిన విజిలెన్స్ కమిటీ నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు కార్యదర్శి మణికంఠరెడ్డి పుట్ట లక్ష్మణ్ అన్నారు. హన్మకొండ జిల్లా సమితి జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ ఆధ్వర్యంలో గురువారం నాడు సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మణికంఠరెడ్డి పుట్టలక్ష్మణ్ మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటి చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి మణకంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయకార్యదర్శి ఇటికాల రామకృష్ణ, యూనివర్సిటీల బాధ్యులు రెహమాన్, హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు బాషబోయిన సంతోష్, శరత్, నాయకులు కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్, సీపతివినయ్, వెంకట్, నర్సింహా, సన్నీ, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

హసన్ పర్తి,ప్రభాతవార్త:



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఉద్దేశంతో నగరంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ సభకు హసన్ పర్తి 66వ డివిజన్ నుండి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఓటింగ్ జరిగే విధంగా విద్యావంతులు, పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ముఖ్య అతిథులు తెలిపారు. సభకు వెళ్లిన వారిలో పెద్దమ రమేష్, మాటేటి కుమారస్వామి, జన్ను కిషన్, మేకల రాజేందర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, వేల్పుల రవిందర్, పప్పుల కుమారస్వామి, గోపరాజు రాజు, జాగృతి రాజేందర్ ఉన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-దశల వారి ఆందోళనలు యూఈఈయూ, సీఐటియు పిలుపు**

ప్రభాతవార్త,ప్రతినిధి-హన్మకొండ:

విద్యుత్ శాఖలో అనేక సమస్యల పరిష్కారం కోసం యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు అనుబంధ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎన్పీడీసీఎల్ వరంగల్ కమిటీ ఒక ప్రకటనలో తెలియజేశారు. 25న డివిజన్ ఇంజనీర్లకు 28 సూపరిండెంట్ ఇంజనీర్లకు 10న సీఎండిలకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు కంపెనీ కమిటీ కార్యదర్శి ఎం.ప్రసాద్, ఎన్పీడీసీఎల్ కమిటీ ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ శాఖ కార్మికులు, ఉద్యోగులు, ఆర్టిజన్లు, మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు, అన్‌మాన్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, తక్కువ సిబ్బందితో అనుకున్నా విధంగా టార్గెట్లు రీచ్ అవుతున్నామని కానీ రోజు వారి పని భారం ఎక్కువవుతుందని దీనికి అనుగుణంగా సిబ్బంది లేరని ఉన్నవారిపైనే పరిభారం ఎక్కువైందని డిఎ ఎరియర్స్ పెండింగ్‌లో ఉన్నాయని ప్రమోషన్లు, ఖాళీ భర్తీ ఎప్పటి నుండో ఉన్నదని, సీబీడీ ట్రాన్స్‌కో కార్మికుల సమస్యలు ఇందులో ఉన్నాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వం నుండి ఈ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని కొత్తగా వచ్చిన ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని కానీ పరిష్కారం కావడం లేదని చెప్పారు. అందుకే ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు కమిటీ తరుపున తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కంపెనీ అధ్యక్షులు జి.అంజనేయులు, కార్యదర్శి ఎం.ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరాజు, కొలగాని రమేష్, నలువాల స్వామి, వరంగల్ కార్యదర్శి ఎల్.శ్రీనివాస్ తదితరులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-రెండో వార్డు కౌన్సిలర్ ఒంటేరు సారయ్య**

పరకాల, మే 23, ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఒంటేరు సారయ్య కోరారు. గురు వారం ప్రత్యేక పారి శుద్ధ్య వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని పలు కాలనీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నీటి నిల్వలు, నిత్యం మనం వాడి పడేసిన వస్తువులే దోమలకు నివాస కేంద్రాలు అని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమల నివారణ సాధ్యం అన్నారు. ఇళ్లను ఎంత శుభ్రంగా ఉండేలా చూసుకుంటామో... పరిసరాలు కూడా అంతే శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వానాకాలంలో అంటువ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్‌రాజు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త,ప్రతినిధి-హన్మకొండ:



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు, విత్తన వ్యాపారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని వ్యాపారులను ఆదేశించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్సు కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు నియంత్రణకు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్సు కమిటీ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుందని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ.భారీ, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్‌సింగ్, వ్యవసాయ, పోలీస్‌శాఖల అధికారులతో పాటు విత్తనాల వ్యాపారులు పాల్గొన్నారు.

## పింగిళి కళాశాలలో ఘనంగా బుద్ధపూర్ణిమ వేడుకలు

ప్రభాతవార్త,ప్రతినిధి-హన్మకొండ:



హనుమకొండ జిల్లా వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల(అటానమస్)లో 23 మే గురువారం రోజున బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షతన బుద్ధపూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళాశాలలోని బుద్ధ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ బుద్ధపూర్ణిమను బుద్ధ జయంతి అని కూడా పిలుస్తారు. ఇది బౌద్ధమత స్థాపకుడు సిద్ధార్థ గౌతమ జన్మదినాన్ని స్మరించుకునే వార్షిక వేడుక. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధులకు ఇది ఒక ముఖ్యమైన పండుగ, ఇది గొప్ప వైభవంగా, ఉత్సాహంతో జరుపుంటారన్నారు. సమాజంలోని మానవీయ విలువలను పెంపొందించడంలో బుద్ధుని బోధనలు ఎంతగానో దోహదపడ్డాయని,ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ బుద్ధుని ప్రభోదనలు విస్తృతంగా ప్రచారం పొందాయని బుద్ధుడు సరళమైన తాత్వికత ఆచరణాత్మకతలలో సమాజాన్ని ప్రభావితం చేశారన్నారు. వైదిక మతంలోని అణిచేత నుంచి దళిత పీడిత అట్టడుగు వర్గాలను విముక్తి చేశాడన్నారు. బౌద్ధం ముఖ్యంగా ధార్మిక రంగాన్ని విప్లవీకరించింది అని ఇందులో భాగంగానే నైతికతను, మానవీయ విలువలను జోడించి సామాన్య మానవులకు ప్రజలకు చేరువయ్యే క్రమంలో ప్రజలు బాషల్లో సాహిత్యాన్ని గొప్ప వాస్తు శిల్పకలను ప్రోత్సహించిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది రజిత, జయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ కాలేజీలో ఎంట్రన్స్ కోచింగ్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదర్శ కాలేజీలో ఎంట్రెన్స్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ బండి కుమార్ తెలిపారు. గురువారం ఆదర్శ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మోడల్ కళాశాలలో చేరాలని కోరారు. మోడల్ కళాశాల ఇంటర్మీడియట్ ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు నీట్, జెఈ మెయిన్స్, ఐఐటీ, సీఈసీ, ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం నుండే విద్యార్థులకు ఎంట్రన్స్ శిక్షణ తరగతులను పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉత్తమ శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపిద్దాం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న అధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాలా ప్రకాష్ పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ.. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి, రెండు కోట్ల ఉద్యోగాలు ప్రకటిస్తామని నమ్మబలికి నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఆశ చూపి గ్రూప్ పరీక్షలు పేపర్లు లీకేజ్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని, మెగా డిఎస్సీ ప్రకటిస్తామని చెప్పి ఉపాధ్యాయ నిరుద్యోగులను గొంతు కోశారని ఆగ్రహించారు. 317 జీవో తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను చిన్న భిన్నం చేసి అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాథమిక ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

## వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతి

**-ప్రభుత్వం ఆదుకోవాలి: గ్రామస్తులు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని గోపాల్‌పూర్ గ్రామ నివాసి బుధవారం వడ దెబ్బతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన గొర్రె ఐలయ్య తండ్రి భూమయ్య(57) అనే వ్యవసాయ కూలీ ఎండలో తనకున్న గేదెలను మెపుతున్న క్రమములో ఎండ తీవ్రంగా ఉండడంతో చెట్టుకింద కూర్చుని ఉండగా వడదెబ్బకు గురై ఇంటి వద్దకు చేరుకుని హాస్పిటల్‌కు తరలించగా డాక్టర్ సూచనలు తీసుకొని అనంతరం అదే రోజు రాత్రి 12 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అతి పెద రికములో ఉన్న కుటుంబం రెక్కదితేనే డోక్కనిండని కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# వైభవంగా శ్రీహేమాచలుని కళ్యాణం

**హాజరైన మంత్రి సీతక్క**

**పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**పట్టు వస్త్రాలు సమర్పించిన లక్ష్మణ్‌బాబు**

**పెద్ద ఎత్తున అన్నధాన కార్యక్రమం**

**మంగపేట మే23, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీలక్ష్మీనృసింహాస్వామి వారి కళ్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12.32గంటలకు అభిజిత్ లగ్నమందు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మ వార్లకు తిరు కళ్యాణ మహోత్సవాన్ని భద్రాచలం నుండి వేద పండితులు, శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి ఆలయ పూజారులు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి హాజరయ్యారు. ఎటువంటి అవా ంచ నీయ సంఘటనలు జరగకుండా ఏటూర్‌నాగారం ఏఎస్పీ, సీఐ రాజు, మంగపేట ఎస్ఐ రవికుమార్ బారీ బందోబస్తు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం మే నెలలో నిండు పౌర్ణమి రోజున, అభిజిత్ లగ్నమందు శ్రీలక్ష్మీనృసింహా స్వామి వారికి ఆదిలక్ష్మీ-చెంచులక్ష్మీ దేవతలతో తిరుకళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈకళ్యాణం భద్రాచలం వేద పండితులు చేతుల మీదుగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మల్లూరులో కళ్యాణం ఉండటంతో వేలాధిగా భక్తులు తరలి వచ్చారు. కళ్యాణ మండపం భక్తులతో కిటకిట లాడింది. మల్లూరు గుట్టపై కాలు పెట్టడానికి కాళీ లేకుండా ఉంది. ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కళ్యాణానికి హాజరైన భక్తులు ముత్యాల తలంబ్రాల కోసం ఒకరి నొకరు తోచుకుని పోటీ పడ్డారు. దీనిని గమనించిన ఆలయ పూజారులు ఉత్సవ విగ్రహాలను గుట్టపైకి తీసుకెళ్ళారు. భక్తులకు అతి పవిత్రమైన ముత్యాల తలంబ్రాలను భక్తులకు అందించారు. కళ్యాణం అనంతరం మంత్రి సీతక్క మల్లూరు గుట్టకు చేరుకుని కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారులు మంత్రికి ఘనంగా స్వాగం పలికారు. స్వామి వారి ఆశ్వీర్వాదం, శేషవస్త్రాలు, తీర్ధ ప్రసాదాలు అందించారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు స్వామి వారికి పట్టు వస్త్రాలు అందించారు. మల్లూరు గుట్టపై వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.








## శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ఆశిస్సులు ప్రజలపై ఉండాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క**

**మంగపేట మే23, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ది చెందిన మల్లూరు లక్ష్మీనర్సింహా స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, స్వామి వారి కరుణా కటాక్షం ఉండాలని మంత్రి సీతక్క కోరారు. గురువారం మల్లూరు గుట్టపై శ్రీలక్ష్మీనృసింహా స్వామి కళ్యాణానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ప్రజా పాలనలో రార్ష్టం ముందుకు సాగుతుందని ఈపాలనలో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని దేవుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరారు. మల్లూరు గుట్టపై ఏర్పాట్లు మంచిగా ఉన్నాయి సీతక్క ఆలయ కమిటీని అభినందించారు.

## మెస్ మూసివేయవద్దని యూనివర్శిటీ రిజిస్టర్ దిష్టిబొమ్మ దగ్ధం



**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

కేయూలో మెస్‌లను మూసివేస్తామని హాస్టల్ డైరెక్టర్ సర్క్యులర్ జారీచేయడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు ఆందోళన చేస్తూ రిజిస్టర్ దిష్టిబొమ్మను గురువారం దహనంచేశారు.

ఈసందర్భంగా కేయూ పీడీఎస్‌యు కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రూప్స్, డీఎస్సీ, వివిధ రకాల కాంపిటీటీవ్ మొదలగుపరీక్షలు ఉన్నాయని, ఈసమయంలో మెస్‌ను మూసివేయడం తగదని, మెస్‌ను మూసివేస్తామన్న సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆందోళన చేస్తున్న క్రమంలో దిగివచ్చిన హాస్టళ్ల డైరెక్టర్ సమ్మయ్య హాస్టల్స్‌ను మూసివేయమని, యధావిధంగా మెస్‌లను నడిపిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్, రాజు, శ్రవణ్, అర్జున్, గణేష్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏనుగు రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**ములుగు జిల్లా ఇంచార్జీ కోవా లక్ష్మీ**

**బిఆర్ఎస్ నాయకులు జంపన్న నాయక్**

ములుగు, మే 22, ప్రభాతవార్త : ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ములుగు జిల్లా ఇంచార్జీ, అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ అన్నారు. ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన విద్యావంతుడు రాకేష్ రెడ్డికి పట్ట భద్రులు ఓటు వేసి గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ చేసిన అభివృద్ధి పనులు చూసి పట్ట భద్రులు ఓటు వేయాలని వారన్నారు. ఏనుగు రాకేష్ రెడ్డి ఉన్నత చదువులు చదివి విదేశాల్లో ఉన్నత ఉద్యోగావకాశాలు ఉన్నప్పటికి ప్రజా సేవకే తన జీవితం అంకితమనే లక్ష్యంతో రాజకీయ రంగప్రవేశం చేశాడని తెలిపారు. నిస్వార్ధ పరుడు, నిబద్ధత కలిగిన వ్యక్తిగా, ప్రజాసేవకు అంకితమవుతున్న ఏనుగు రాకేశ్ రెడ్డిని



ఎలాగైన గెలిపించుకుతీరాలని కోవా లక్ష్మీ, భూక్య జంపన్న నాయక్‌లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు గుండారపు రాజు, కౌశిక్, రవి, రాజు, గణేష్, సురేష్, పద్మ, రవళి, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ మడికొండ శ్రీను**



**పరకాల, మే 23, ప్రభాతవార్త**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని 400 సీట్లు ఇవ్వాలని, ప్రచారం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడికి బిజెపి అభ్యర్థికి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బిజెపి ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను కాలరాసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుక చట్టసభల్లో ఉంటే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యావంతులు ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఎమ్మెల్సీ ఓటర్లందరు ఐక్యతను చాటుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని అన్నారు. గత ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన వారిలో తీన్మార్ మల్లన్న ఒకరని కొనియాడారు. ఆరు సంవత్సరాల పాటు పట్టభద్రులకు అండగా ఉండాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే మూడు సంవత్సరాల కాలంలోనే రాజీనామా చేసి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదలేశారన్నారు. 2017లో పల్లా ఉద్యోగులను నిరుద్యోగ యువకులను ప్రలోబపెట్టి డబ్బు మధ్యంతో గెలిచారని బిఆర్ఎస్ ప్రభుత్వం పలు జీవోలు తెచ్చి నిరుద్యోగ యువకులను, ఉద్యోగస్తులను కన్నీళ్లు పెట్టించిందన్నారు. తీన్మార్ మల్లన్న ఎందుకు జైలుకు పోయిండు మల్లన్నపై ఎన్ని కేసులు ఉన్నాయో వీటికి కారణం ఎవరో పట్టభద్రులకు తెలుసని అన్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో బలమైన క్యాడర్ కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నకు మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని సూచించారు.


## వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేరుతో ఫేక్ మెసేజ్‌లు


**- మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు? రెస్పాండ్ కావద్దు? వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి**

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**వరంగల్ కలెక్టరేట్, మే 23, ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లాలోన కలెక్టర్ పి. ప్రాశీణ్య పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగ్‌లో ఉన్నారని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ 94776414080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ ప్రావీణ్య తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంద త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రావీణ్య ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.



# ప్రజాసేవకై నేను సైతం

## సానిక సంస్థల ఎన్నికల పోరులో.....

## ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు

**నెల్లికుదురు, మే 22, ప్రభాతవార్త:**

ఆంధ్రపాలకుల నుండి సకల జనుల సహాకారంతో కేసిఆర్ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత 2014లో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసిఆర్ సారద్యంలో ఏర్పాటైన బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలకు పట్టం కట్టడంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఉద్యమనాయకుడు కేసిఆర్ కావడం,అనంతరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే ఊపులో వీచిన బిఆర్ఎస్ పార్టీ గాలికి మరే ఇతర పార్టీకి అంతచెప్పుకొతగ్గ విదంగా స్థానిక సంస్థల్లో సర్పంచ్‌లు, ఎంపిటీసీ, ఎంపిపిలు, జడ్పిటీసిలు రాలేకపోగా, పూర్తిగా బిఆర్ఎస్సే అధిక్యత ప్రదర్శించింది. ఆతరువాత జరిగిన 2019 స్థానిక సంస్థ ఎన్నికల్లో సైతం బిఆర్ఆర్ దాటికి తట్టుకొలేక మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే సర్పంచ్‌లు, ఎంపిటీసి, ఎంపిపిలు, జడ్పిటీసిలు గెలుచుకుని ఆగ్రబాగన నిలిచారు.కానీ ప్రస్తుతం 2023 డిసెంబర్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 2014,2019 ఎన్నికలకు బిన్నంగా ప్రజలనాడి పసిగట్టలేక బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంతోపాటు మండలంలో సైతం ఊహించని విదంగా మానుకోట శాశనసభ కాంగ్రెస్ అభ్యర్దికి బారిగానే మెజారిటీ ఇవ్వగా,ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకే ఓటింగ్ మెరుగ్గా ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

**స్థానిక సంస్దల ఎన్నికల రిజర్వేషన్లు యదావిధిగానే అనడంతో.....**

ఇదంతా ఇలా ఉంటే త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు యాదావిదిగానే ఉంటాయన్నా మాటలు వస్తున్నప్పటినుండి మండలంలోని గ్రామాల్లో ఉన్న వివిద పార్టీ నేతలు పోటా పోటీగా ఉన్న కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలతోపాటు మండలంలో ఉండిలేన్నట్లు ఉన్న బిజేపి చెందిన నాయకులు సర్పంచ్‌లు,ఎంపిటీసి,ఎంపిపిలు,జడ్పిటీసిలుగా పోటీల్లో ఎన్నికల్లో నిలపడటానికి అయా పార్టీల అశావాహులు ముందస్తుగానే తమతమ అంచనాలను అంచనా వేసుకుంటూ తమకు తోచిన ప్రయత్నాలతో ప్రజలకు దగ్గరవుతూ

ముందుకు పోతున్న వివిద పార్టీల నాయకుల్లో మండల కేంద్రం నెల్లికుదురు మేజర్ గ్రామపంచాయతీ(పాత రిజర్వేషన్ జనరల్)కి చెందిన వారు 'ప్రభాతవార్త'తో అశావాహుల మనోగతం...

**సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీకి చెందిన అశావాహుల్లో....**

**1) పులి వెంకన్న (బిసి సామానిక వర్గం..మున్నూరుకాపు) :**



సీనియర్ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో ఏ పదవులు అవించకుండా పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నాను.బిఆర్ఎస్ పార్టీ గాలివీస్తున్న సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఎదురీదుతున్న కష్టకాలంలో నేను పార్టీ ఆదేశిస్తే నెల్లికుదురు గ్రామసర్పంచ్‌గా, అనంతరం మరోసారి ఎంపిటీసిగా పోటీచేసి ఓడిపోయి ఆర్దికంగా నష్టపోయాను,ప్రజల్లో రెండుసార్లు ఓడిపోయాననే సానుభూతి ప్రజల్లో ఉంది.ప్రస్తుతం రాష్ట్రంలో మండలంలో కాంగ్రెస్ గాలీ వీస్తుంది,రెండుసార్లు నష్టపోయిన నాకు మరోసారి సర్పంచ్‌గా నిలపడటానికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా,అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.

**2) వెన్నం క్రాంతిరెడ్డి ( ఓసి సామాజిక వర్గం) :**

కాంగ్రెస్ పార్టీలో క్రీయాశీలకంగా పార్టీకోసం నిబద్దతతలో పనిచేస్తున్నా,ప్రస్తుతం జనరల్ రిజర్వేషన్ ఐనందున నాకు అవకాశం



లబించినట్లైయింది,మళ్ళీ నాకు రిజర్వేషన్ అనుకూలిస్తుందో లేదో..ప్రజలకు సేవచేయాలనే ఆసక్తి ఉంది,యువకున్ని ప్రజల్లో నామపట్ల విశ్వాసం ఉంది.సర్పంచ్‌గా నిలపడటానికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా,అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.

**3) సలుగు హన్మంతు (బిసి సామానిక వర్గం.. మున్నూరుకాపు) :**



నేను గత ఎన్నికల వరకు ఉద్యోగస్తునిగా వృత్తిని నిర్వర్తించా,నాకు కాంగ్రెస్ పార్టీపై ప్రేమ ఎక్కువ.ప్రస్తుతం పార్టీలో చేరి పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తు,పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నా.నాకు ప్రజాసేవ చేయాలని ఉన్నందున సర్పంచ్‌గా నిలపడటానికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా,అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.

**4)రత్నపురం యాకయ్య ( బిసి సామాజిక వర్గం..రజక) :**



కాంగ్రెస్‌పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తు పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నా,బిఆర్ఎస్ ఊపులో సైతం రెండుసార్లు కాంగ్రెస్ పార్టీనుండి వార్డు నెంబర్‌గా ఎన్నికైయ్యా,ప్రస్తుతం నెల్లికుదురు పట్టణశాఖ పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నా,ప్రజాసేవా చేయాలని ఉంది.సర్పంచ్‌గా నిలపడటానికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా,అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.

**5) మద్ది రాజేష్ (బిసి సామానిక వర్గం..మున్నూరుకాపు) :**



కాంగ్రెస్‌పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తు పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నా,యువకున్ని ప్రస్తుతం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నా, ప్రజాసేవా చేయాలని ఉంది.సర్పంచ్‌గా నిలపడటానికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా,అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.



**6) వరిపెల్లి ఉప్పలయ్య (బిసి సామాజిక వర్గం రజక) :**

ఎన్నో సంత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుని పార్టీ బలోపేతానికి కృస్తున్నా,గ్రామ ప్రజలకు సేవచేయాలని ఉన్నా అవకాశం రాలేదు,ఈ సారి సర్పంచ్‌గా నిలపడటానికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా,అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా. ఇలా వీరు ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న పేర్లే కాకుండా,గోప్యంగా ఉండి తెరమీదిగా వద్దామనే వారుకూడ ఉండవచ్చు ఏది ఏమైనా వేచిచూద్దాం.

**సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన అశావాహుల్లో...**

బిఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ అభ్యర్దిగా నిలపడాలని కొందరికి ఉత్సహం ఉన్నప్పటికి,పార్టీలో నాయకులందరూ కూర్చోని ఎవ్వరైన ఒక్కరిని సూచించుకుని అదిష్టానం ఆదేశాల మేరకు నిలపెడుదామని రీతిలో పార్టీ వర్గాలు ఉన్నట్లు,అందు వలన పేర్లు చెప్పుకోవడానికి అభ్యర్దులు సుముఖంగా లేరనేది సమాచారం.బిఆర్ఎస్ నుండి సర్పంచ్‌గా నిలపడే అభ్యర్ది ఒకే ఒక్కడు ఎవ్వరనేది ప్రజలు వేచిచూస్తున్నారు.

**సర్పంచ్ పదవికి బిజేపి పార్టీకి చెందిన అశావాహుల్లో....**

**1) చందు రాజ్‌కుమార్ ( బిసి సామాజిక వర్గం..యాదవ) :**



పార్టీలో క్రీయాశీలంగా పనిచేస్తు,పార్టీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు బిజేపి మండల పార్టీ అధ్యక్షునిగా ఇటీవల వరకు పనిచేశా, ప్రజాసేవా చేయాలని ఉంది, సర్పంచ్‌గా నిలపడటానికి యువకునికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా, అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.

**2 ) వెల్కూచి నాగయ్యశాస్త్రి ఓసి సామాజిక వర్గం..బ్రాహ్మణ) :**



బిజేపి పార్టీలో గ్రామీన స్దాయి నుండి నేడు జిల్లా స్థాయి నాయకునిగా పార్టీకి సేవలందిస్తూ, పార్టీ బలో పేతానికి కృషిచేస్తున్నా, ప్రజాసేవా చేయాలని ఉంది, సర్పంచ్‌గా నిలపడటానికి యువకునికి అవకాశం ఇవ్వమని కాంగ్రెస్‌పార్టీ అదిష్టాన నాయకత్వాన్ని కోరుతా, అదిష్టానం అదేశిస్తే పోటీచేస్తా.

# సమస్యలను పరిష్కరించే వారిని వీసీలుగా నియమించాలి



**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గతంలో రెండుపర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వం తమ అనుయాయులను, విధేయులను విశ్వవిద్యాలయాలకు వీసీలుగా నియమించడం వలన విశ్వవిద్యాలయాలలో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయని కొందరు వీసీల వ్యవహార శైలి వలన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిన నేపథ్యంలో విశ్వవిద్యాలయాలకు వీసీలను ఎంపిక చేసే క్రమంలో అనుభవానికి సమర్థతకు అర్హతకు ప్రాధాన్యత ఇచ్చి విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న వారిని వీసీలుగా ఎంపిక చేయాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. వీసీల నియామకం పారదర్శకంగా రాజకీయాలకు పైరవీలకు అతీతంగా ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

కేయూ పరిధిలో వివిధ విభాగాలలో వారానికి 16పీరియడ్స్‌తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని గత పదిరోజు పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పార్ట్‌టైం అధ్యాపకులు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులను మానవతా ధృక్పథంతో చూసి పెరిగిన రేట్లకు అనుగుణంగా వారి జీతాలుపెంచి కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరాఉ. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు తమ సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవించినా నిమ్మకు నీరెత్తని అధికారులు పనులు చేయకపోగా ఉద్యమాలు చేస్తున్న అధ్యాపకులపై లేనిపోని కేసులు పెట్టి భయపెట్టాలని చూశారని, ఇది కరెక్టు కాదని అధికారులకు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీరి సమస్యపై స్పందించి సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో డా.భాగ్యమ్మ, డాక్టర్ వాణీదేవి, డాక్టర్ మాధవి, డా.వినోద, డా.దేవోజీనాయక్, డా.నరేందర్‌నాయక్, డా.లక్ష్మీనారయణ, డా.సుధీర్, డా.మాధవి, డా.సృజన, వాణి, కళ్యాణిప్రియ, డా.శ్రీనివాస్, మౌనిక, సుజాత, డాక్టర్ రజని, జోష్ణ, రజిత, హరికుమార్, విజయ, కవిత, కిరణ్, డాక్టర్ అన్నపూర్ణ, పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ తొలిగి సంక్షేమం- అభివృద్ధి పనులు మొదలయ్యేనా..?

*పరకాల- ప్రభాతవార్త:*

ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అయినా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు మొదలయ్యేనా అనే సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. 100 రోజుల పాలనలో ఆరు గ్యారంటీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సంతకాలు చేశారు. దీనికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. దానిని ఆసరా చేసుకొని ప్రతిపక్షాలు నోటికి వచ్చినట్లుగా విమర్శలు చేయడం గమనార్హం. ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారిందని విషయం కూడా తెలియని అవివేకులా అని జనం ప్రతిపక్షాలను ఈసడించుకుంటున్నారు. ఇదిలా ఉండగా పరకాల పట్టణంలో గత పదేండ్ల కాలంలో నిలిచిపోయిన పనులు ఎన్నో ఉన్నాయి. అందులో పేదలకు మెరుగైన వైద్యం అందించే 100 పడకల ఆసుపత్రి నిర్మాణం అలాగే బస్‌స్టేషన్ చౌరస్తా చుట్టూ ఉన్న డబ్బాలను తొలగించి వారికి జీవనాధారం లేకుండా చేశారు. వారికి పునరావాసం కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు. అలాగే పరకాల నడిబొడ్డున ఉన్న కూరగాయల మార్కెట్‌ను తొలగించి, స్థానిక డాక్‌బంగ్లా ప్రాంతంలో నిర్మాణ పనులు చేపట్టారు. ఏండ్లు గడుస్తున్నప్పటికి ప్రధాన అంశాలైన మూడు పనులు కొలిక్కి రావడం లేదని పరకాల ప్రాంతవాసులు విమర్శిస్తున్నారు. అలాగే పరకాల సుందరీకరణలో భాగంగా పురపాలక సంఘం పరిధిలోని నాలుగు ప్రాంతాలలో జంక్షన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికి మూడు ప్రాంతాల్లో జంక్షన్ పనులు అసంపూర్తిగా మారి పోయాయి. ప్రధానమైన నాలుగవ జంక్షన్ బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ దానికి గాను ఇప్పటి వరకు ఇసుమంత పని కూడా జరగలేదు. దాంతో ఆ సెంటర్‌లో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అలాగే పరకాల పురపాలక సంఘం పరిధిలోని 22 కౌన్సిలర్ పరిధిలోని వార్డులలో ఆనాటి డ్రైనేజీలు పూడుకుపోయాయి. శిథిలమైపోయిన డ్రైనేజీలతో జనం అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. అయినా 20 ఏళ్లుగా ఏ పాలకులు డ్రైనేజీలను పట్టించుకున్న వారు లేరు. కాగా జూన్ 5 నాటికి అన్ని ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత అయినా సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి పనుల శ్రీకారానికి శ్రీకారం చుట్టేనా అని పలువురు పరకాల జనం ఎదురుచూస్తున్నారు.



# ఊరిలో మొదలైన సర్పంచుల సందడి

**-ఖద్దరు చొక్కాలు దులుపుతున్న అభ్యర్థులు**

**-నువ్వానేనా సెటిల్ మెంట్లో బీజీ**

**-జూన్ చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్...**

**రిజర్వేషన్లదే ఆలస్యం**

**-పంచాయతీ ఎన్నికలపై అధికారుల దృష్టి..**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండలంలో వివిధ గ్రామాలలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నజారానా మొగడంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించింది. రాష్ట్రం మొత్తం మీద ఒకే విధానంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వినిపిస్తుంది. మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్క పంచాయతీ నుండి 3 లేదా 5 గురు అభ్యర్థులు పోటీలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మండలంలో ఉన్నా వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు సర్పంచులకు పోటీలకు సిద్ధపడుతున్నట్లు గ్రామస్తుల ద్వారా సమచారం ఉంది. సర్పంచులు పోటీ చేసే అభ్యర్థులు నెలరోజుల ముందే డబ్బులు ఇతరములు సిద్ధాం చేస్తూన్నట్లు తెలుస్తున్నది. రాత్రి వేళలో అభ్యర్థులు పోటీదారులు సెటిల్మెంట్ చేసుకుంటూ వార్డు మెంబర్ స్థాయిలను విధంగా ఉండాలని వేతుకుంటూ సోపతి చేసుకుంటున్నట్లు తెలియజేస్తున్నారు. గ్రామాలలో సర్పంచ్‌ల పదవి ముగియడంతో స్పెషలాఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆనాటి నేటి వరకు నాయకులు పావులు కదులుతూనే ఉన్నారు. ఫిబ్రవరి 2 నుండి సర్పంచల పదవి ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషలఫీసర్లను ఏర్పాటు చేయగా ఎక్కడి పనులు అక్కడే ఉన్న గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పని విధానం గ్రామాలలో లేదని ప్రజలు ఆరోపిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల నోటిఫికేషన్ త్వరగా ఎలక్షన్ ఏర్పాటు చెయ్యాలని చూపిస్తుంది. జూన్ మాసంలో సర్పంచ్‌లను ఏర్పాటు చేసే పనిలో ఉండగా మండలంలో 19 గ్రామాలకు పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తున్న క్రమంలో గ్రామాలలో ఉన్న యువత యువకులు మేధావులు సర్పంచి పోటీ తత్వాన్ని పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని, రిజర్వేషన్ల ప్రక్రియ ప్రభుత్వం ప్రకటించక జనాభా ప్రతి పాదికన ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నందున పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఫలితాలు వెలువడిన తరువాత రిజర్వేషన్ల ప్రక్రియ ఎస్సీ, బీసీ జనరల్‌తో పాటు రిజర్వేషన్‌ల ప్రక్రియ వెలువడక కొంత ఆలస్యం ఏర్పడ్డదని రాజకీయ పార్టీలు అనుసరిస్తూ ఎరిని ఏర్పాటు చెయ్యాలనే విధానములో గుప్పెట్లో తీసుకుంటున్నట్లు సమాచారం. దీనితో మళ్లీ ఎన్నికల సందడి మొదలైంది. పంచాయతీ ఎన్నికల పట్ల ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వం జారీ చేసినట్లు సమాచారం.. పంచాయతీ ఎన్నిక విధానం... ఎంపీ అసెంబ్లీ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ చెయ్యగా నేడు పంచాయతీ ఎన్నికలు బ్యాలెట్ బాక్స్‌ల ద్వారానే ఎన్నిక నిర్వహించాలని అధికారులు తెలియజేస్తున్నారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి అవాంఛ నీయ సంఘటనాలు జరుగాకుండ పోలీస్ సహకారం తీసుకొని 144 సెక్షన్ అమలు కూడా ఉండవచ్చని అధికారులు తెలియజేస్తున్నారు... ఫిబ్రవరి 2న పంచాయతీ ఎన్నికలు ముగియడంతో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జూన్‌లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి సర్పంచులను ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాము ఆదేశాలు జారీ చేయగా, జూలై 3న జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవీకాలం ముగిస్తుండడముతో పంచాయతీ ఎన్నికలు అనంతరం జడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా జూన్ మాసంలో పంచాయతీ ఎన్నికలు ముగియడంతో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను జూలై, ఆగస్టు మొదటి వారంలో ఏర్పాటు చేస్తే బాగుటుందని ప్రభుత్వం అధికారులతో చర్చించినట్లు సమాచారం....



# అంగరంగ వైభవంగా ఎరుకల నాంచారమ్మ జాతర

**దేవతను దర్శించుకున్న మంత్రి సీతక్క**

**భూపాపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మొక్కులు సమర్పించుకున్న వేలాది మంది భక్తులు**

*వెంకటాపూర్, మే 22, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ రామంజాపూర్ శివారులోని ఎరుకల నాంచారమ్మ జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఎరుకల కులస్తుల సాంప్రదాయ బద్ధంగా నాంచారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆద్వర్యంలో నాలుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయ 8 గంటల నుండి శివసత్తులు బోనాలు కోలాటంతో రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఆలయం వరకు డప్పు చప్పుల నడుమ తరలి వచ్చారు. నాంచారమ్మ వేశధారణతో వచ్చిన వారి నుంచి పలువురు సోది చెప్పించుకున్నారు. దేవతలను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావుతో పాటు సీతక్కకు నిర్వాహకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ లోకిని రాజు ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు



మంత్రి సీతక్క మాట్లాడుతూ పంట పొలాల మధ్య వెలిసిన నాంచారమ్మ దేవత దేశ రాష్ట్రంలో ఉన్న ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు కేతిరి భిక్షపతి, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, పల్లకొండ భాస్కర్, పాలకుర్తి సురేష్, కోనేటి రాజు, మానుపాటి రమేష్, కేతిరి సుభాష్, అంగిడి ప్రశాంత్, లోకిని సమ్మయ్య, లోకిని చందర్, రవీందర్, దేవరాజ్, కేతిరి సారయ్య, పాలకుర్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పక్షాన

# ప్రశ్నించే గొంతుకవుతా

**మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆదరించండి**

**స్వతంత్ర్య అభ్యర్థి ఉమాశంకర్**

*పరకాల, ప్రభాతవార్త*



నల్లగొండ వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకగా శాసనమండలికి పంపాలని ఎమ్మెల్సీ స్వతంత్ర్య అభ్యర్థి కోడిరెక్క ఉమాశంకర్ పట్టభద్రులకు సూచించారు. గురువారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. గత 16 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమకారుడిగా, వేలమంది నిరుద్యోగులకు పాఠాలు చెప్పే అధ్యాపకుడిగా అనేక సేవలు అందించానని తెలిపారు. విద్యా, ఉద్యోగ పారిశ్రామిక రంగాల్లో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది చట్టసభల ద్వారా పేద ప్రజల గొంతునై వినిపిస్తానని పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో రాజకీయ పార్టీలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. తనను గెలిపిస్తే ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు, నిరుద్యో గులకు భృతి వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలి**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,మే23,ప్రభాతవార్త*



నిరుద్యోగుల పక్షాన నిరంతరం ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గురువారం బాలాజీ గార్డెన్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఎంపి అభ్యర్థి బలరాం నాయక్‌లతో కలిసి మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీరియల్ నెంబర్ 2లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్నను చట్టసభలకు పంపిస్తే నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతాడన్నారు. అంతేగాక సామాజిక సేవలో ఎప్పుడు ముందుంటూ పేదల పక్షా పాతిగా నిరంతరం పోరాడుతునే ఉన్నాడన్నారు. గత 10సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిరంతరం పోరాడుతూ కేసిఆర్‌ను గద్దె దింపే వరకు పోరాటం ఆపలేదన్నారు. అలాంటి వ్యక్తిని చట్టసభల్లోకి పంపించా లని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, బ్లాక్‌కాంగ్రెస్ అద్యక్షుడు యాదవ్‌రెడ్డి, దస్రునాయక్, రాంరెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకన్న, ప్రభాకర్‌గౌడ్, సతీష్, కౌన్సిలర్‌లు పోతురాజు, శ్రీనునాయక్, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

*రఘునాథపల్లి, ప్రభాతవార్త :*

ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చంద్రారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కన్నాయ్యపల్లి గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడవడంతో కాంగ్రెస్ బృందం సభ్యులు అక్కడికి వెళ్లిపరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతులు అధైర్య పడవద్దని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, రమేష్‌రెడ్డి, గాదెరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను బ్రతికిస్తే మీ తరపున పోరాటం చేస్తాం

## మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు



భూపాలపల్లి, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను బ్రతికిస్తే మీ తరపున పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా నియోజక వర్గ స్థాయి సన్నాహక సమావేశం మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంఎల్‌సి సిరికొండ మధు సూదనాచారి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి, మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ వికలాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఆమోద యోగ్యుడైన వ్యక్తి మన ప్రతినిధిగా ఉండాలా, బ్లాక్ మెయిలర్ ప్రతినిధిగా ఉండాలా విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచించుకోవాలని కోరారు. జర్నలిజం ముసుగులో విలువను ఖూని చేసిన తీన్మార్ మల్లన్నకు ఓటు వేస్తే నయా నయీమ్‌గా మారుతారని అన్నారు. గత నాలుగు సార్లు ఎంఎల్‌సి అభ్యర్థిగా బిఆర్ఎస్‌ను అభ్యర్థిని గెలిపించటం జరిగిందని, మరో మారు గెలిపిస్తే మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేస్తారని అన్నారు. అందరికి ఆమోద యోగ్యుడైన పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు భూపాలపల్లి మండలంలోని కమలాపురం గ్రామంలో అకాల వర్షాలకు ఐకేపీ సెంటర్‌లలో తడసిన వరి ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇలా వర్షానికి తడిసిపోయిందని కన్నీటి పర్యంతం అయిన రైతు మల్లికాంబ తదితర రైతులను ఓదార్చారు. దడిసిన వడ్లను ఐకేపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, సన్న రకం కాకుండా అన్ని రకాల వరి ధాన్యంకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్, జాగృతి అధ్యక్షులు మాడ హరీష్‌రెడ్డి, కౌన్సిలర్‌లు టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు రత్నం అవినాష్, శ్రీనివాసరెడ్డి, దేవరకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నెత్తిన భస్మాసుర "హస్తం"..!

మొదటి పేజీ తరువాయి :

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తెలంగాణ ప్రజల జీవితాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పెంక నుంచి పోయిలో పడ్డవిధంగా తయారైందని, కాంగ్రెస్‌పార్టీ ప్రజల నెత్తిన భస్మాసుర "హస్తం" పెట్టారని దీంతో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసా గుతుందని కేంద్ర మాజీమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్తూ మధ్యలో జన గామలోని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి నివాసంలో ప్రెస్‌మీట్ నిర్వ హించారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, రంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కెవిఎల్ఎన్‌రెడ్డితో కేంద్ర మాజీ మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలన పోవాలని, దొరలపాలన పోవాలని, కేసీఆర్ పీడ విరగాలని రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి ఓటువేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, తెలంగాణ ప్రజల జీవితాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పెంక నుంచి పోయిలో పడ్డవిధంగా తయారైందని, కాంగ్రెస్‌పార్టీ ప్రజల నెత్తిన భస్మాసుర "హస్తం" పెట్టారని విమర్శించారు. వందరోజుల్లో చేస్తాను అన్న హామీలు అన్ని నెరవేర్చకుండా ప్రజలను నమ్మకద్రోహం చేస్తుందని, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. రైతు రుణమాఫీ డిసెంబరు 9న చేస్తాం అని ఇప్పుడు ఆగస్టు వరకు పొడ గించారని, రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి లేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. క్వింటాల్ ధాన్యంకు రూ.500 ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నరకం వడ్లకు మాత్రమే ఇస్తామని రైతులను నిండా ముంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల ధాన్యాలు కొనడానికి సిద్ధంగా ఉందని మీకు కొనడానికి ఏమి ఇబ్బంది వస్తుందని ప్రశ్నించారు. రైతులకు ధాన్యంకు ఖచ్చితంగా రూ.500బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతుబంధు, కౌలురైతులకు రూ.15వేలు ఇవ్వడంలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు, ప్రభుత్వ ఉద్యోగులకు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా కరువు భత్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెన్షన్ సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, ఉద్యోగస్తుల పీఆర్సీ 2023నుంచి పెండింగ్‌లో ఉంటే పట్టించుకోకుండా ఉన్నారన్నారు. ఉద్యోగుల మెడికల్ రియంబర్స్‌మెంట్‌ను బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలో మోసం చేస్తున్నాయన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ రూ.5వేల కోట్లు ఇవ్వడం లేదని, ఆరోగ్యశ్రీ, స్కాలర్‌షిప్స్ సకాలంలో ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇదేవిధానం రాష్ట్రంలో కొనసాగితే తెలంగాణ అభివృద్ధి ప్రశ్నా ర్థకంగా మారుతుందన్నారు. దళితబంధు మొదలైన పథకాలు ఉంటాయో ఉండవో తెలియదని, రాష్ట్రంలో గుడ్డెద్దు చేనులో పడ్డట్టుగా రేవంత్‌రెడ్డి పరిపాలన ఉందన్నారు. తెలంగాణ పరిస్థితి ఆర్థికంగా దివాళ తీసే పరిస్థితికి దిగజారిందని, తెలంగాణను కాపాడుకోవల్సిన పరిస్థితి ఇప్పుడు మేధావులపై ఉందన్నారు. కేసీఆర్ పాలనలో పదిసంవత్సరాలు, కాంగ్రెస్ ఆరు నెలల పాలనలో తెలంగాణ అభివృద్ధి అంధకారంలోకి వెళ్లింద న్నారు. నీళ్లు నిధులు నియామకాల కోసం వచ్చిన తెలంగాణ వెనుక బడిందన్నారు. తెలంగాణలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని, ఇచ్చిన హామీలకు ఏ రకంగా అమలు చేస్తారో ప్రణాళిక లేదని ఆరోపించారు. ఇచ్చిన హామీలలో వెనుకంజతోపాటు ఉద్యోగుల సమస్యలలో వెనుకంజ వేస్తుంద న్నారు. ఆర్‌జీ, ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ, మోసం చేస్తుంద న్నారు. ఇప్పటికైనా పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంకు షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాలని కోరుతున్నానని, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాణానికి బొమ్మ బొరుసులే రెండింటి డీఎన్ఏలు ఒక్కటేనని అందుకోసం బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ను పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేపీ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, జనగామ జిల్లా బీజేపీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలోని చిల్పూర్ మండలంలోని నష్కల్ ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చాయన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించ రాదన్నారు. ఓపీఎం ఎస్‌లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కేంద్రాల పరిశీలనలో ఆయన వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి మెజారిటీ ఇవ్వాలి

కేసముద్రం, మే 23, ప్రభాతవార్త



పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు కొరకు నియోజకవర్గం నుండి మెజారిటీ ఓట్లు ఇవ్వాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన పార్టీ ముఖ్యనాయకులు, బూత్ కమిటీల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్, జెడ్పీటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, కముటం శ్రీను, యాకుబ్‌రెడ్డి, హరినాయక్, యాకాంతం, రవీందర్, వెంకన్న, రామ్మూర్తి, చంద్రయ్య, మహేందర్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యుల గుట్టు రట్టు

## వైద్య సెంటర్‌లో టిజి వైద్య మండలి ఆకస్మిక తనిఖీ

పోచమ్మ మైదాన్, మే 23, ప్రభాతవార్త



గ్రేటర్ నగర వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా వైద్య క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేసుకుని తాము కూడా ప్రజలకు వైద్యాన్ని అందిస్తామని నమ్మబలుకుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో వైద్యసెంటర్లపై టిజి వైద్య మండలి కొరడా ఝులిపిస్తోంది. తెలంగాణ వైద్య మండలి బృందం చైర్మన్ డా.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని జెపిఎన్ రోడ్డులో డెక్కన్ ఆప్టికల్స్‌లో డాక్టర్ సురేష్ కుమార్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆప్టోమెట్రీలో డిప్లొమా చేసిన ఎం.జనార్దన్ అనే వ్యక్తి అందులో డాక్టర్‌గా వ్యవహరిస్తూ కంటిచూపుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడంతో పాటు డాక్టర్‌గా ప్రిస్క్రిప్షన్‌పై కంటి చుక్కల మందులు, ఇతర మందులు కూడా రాస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీ నివేదికను హైదరాబాద్‌లోని రాష్ట్ర వైద్య మండలికి పంపిచనున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డిప్లొమా ఆప్టోమెట్రి చేసిన వారు డాక్టర్ క ఆదని, ఎటువంటి మందులు రాయకూడదని తెలంగాణ రాష్ట్ర వైదనయ మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా.నరేష్ కుమార్ సూచించారు. ఈ తనిఖీ బృందంలో వరంగల్ ఐఎంఏ ప్రెసిడెంట్ డా. అన్వర్‌మియా, వరంగల్ హెచ్ఆర్‌డిఎ కోశాధికారి డా.శివ్వా సృజన్, డా.అనంతుల అన్వేష్‌లు ఉన్నారు.

# ప్రజల కోసం ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త



ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సంద ర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ధర్‌రావు ఆదేశాల మేరకు 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వ రాజు కుమారస్వామి గురు వారం పట్టభద్రుల ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డివిజన్‌లోని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

**రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు**

**నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని, వారిని మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హెచ్చరించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వానాకాలం పంట గురించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారన్నారు. జిల్లాలో మొత్తం 237విత్తనాలు, 238ఎరువులు, 183పురుగు మందుల లైసెన్స్ డీలర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో వ్యవసాయశాఖ, పోలీసుశాఖ, రెవెన్యూశాఖ, విత్తన, ఎరువుల డీలర్లు సమన్వయంతో పనిచేయాలని, నకిలీ, కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వానాకాలం పంటకోసం నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులు విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఈ టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా 9398616041 వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే రైతుల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈక్రమంలో క్షేత్రస్థాయిలో ఎంఏఓలు, ఏఈఓలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా పోలీసుశాఖ, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని, విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేవిధంగా చూడాలన్నారు. జిల్లాలో ఎటువంటి కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రోజువారి నివేదికను సమర్పించాలని, ప్రతినెలా 5వ తేదీలోపు ఫార్మ్-డీ ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు. ఎప్పటికప్పుడు స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిస్టర్ విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలని, ఎటువంటి అలసత్వం తగదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతీ ఎరువులు, వితనతనాలు, పురుగు మందులకు దుకాణా దారులు తప్పనిసరిగా రశీదును ఇవ్వాలని పేర్కొన్నారు. కాలపరిమితి అయిపోయిన పురుగుమందుల అమ్మకాలు చేసినా, పీసీలు లైసెన్స్‌లో పొందుపర్చకుండా స్టాక్ అమ్మినా రైతులకు రశీదులు ఇవ్వకపోయినా దుకాణాదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సరిగా లేకుండా అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా దుకాణాదారుల యజమానులకు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సప్లయ్ యాక్టు 1951 క్రిమిసంహారక చట్టం 1968 ప్రకారం రూ.10వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా, ఒకనెల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.



**-విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు..: డీసీపీ పి.సీతారాం**

విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మినా, కాలపరిమితి లేని విత్తనాలు అమ్మినా, లైసెన్స్‌లేకుండా లేదా లైసెన్స్ రెన్యువల్ చేయకుండా వ్యాపారం చేసినా విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డులు సక్రమంగా నిర్వహించలేకపోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా, బిల్లుల్లో లాట్‌నెంబర్లు రాయకపోయినా, నెలవారీ నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించకపోయినా దుకాణాదారుల యజమానులపై విత్తనాల చట్టం-1966, సీడ్‌రూల్స్-1968, సీడ్ కంట్రోల్ ఆర్డర్ -1983, ఈసీ చట్టం -1955కింద కేసులు నమోదు చేసి ఒకనెల నుంచి ఏడేళ్ల వరకు జైలుశిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

అంతకుముందు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలపై డీలర్లకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయిస్తామని అధికారులు, డీలర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఏవో వినోద్‌కుమార్, విత్తనాల అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి గోపయ్య, ఏడీఏలు అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విత్తన, ఎరువుల డీలర్లు, పురుగుమందుల దుకాణదారుల యజమానులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌లను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి

**జనగామ టౌన్, మే 23 ప్రభాతవార్త :**
వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని లోక్‌సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను గురువారం జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తనిఖీ చేశారు. 15- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న 099-స్టేషన్‌ఘన్‌పూర్, 100-పాలకుర్తి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా, సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రతను, రికార్డుల నిర్వహణ, సీసీకెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర వాటిపై ఆరాతీసి తగిన సూచనలు చేశారు. తనిఖీలో ఆయన వెంట సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జాతీయస్థాయిలో విజేతగా హర్షిని ఉజ్వల్

**పాలకుర్తి, మే 23 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన పెద్ది హర్షిణి, పెద్ది ఉజ్వల్ షోటోకాన్ కరాటే, వెపన్‌కట విభాగంలో జాతీయస్థాయిలో విజేతగా నిలిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సొంతం చేసుకున్నారు. గ్రామానికిచెందిన పెద్ది లక్ష్మణ్ కుమార్తె హర్షిని, కుమారుడు ఉజ్వల్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ఈనెల 19న గోవాలో యూనివర్సల్ 369షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కరాటే చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో జాతీయస్థాయిలో విజేతగా నిలిచారు. హర్షిని వెపన్ కట విభాగంలో గోల్డ్, కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్, అలాగే ఉజ్వల్ వెపన్ కటాస్ విభాగంలో రెండు గోల్డ్‌మెడల్స్ సాధించారు. చిన్నారులను హీరో సుమన్‌తోపాటు పలువురు కరాటే మాస్టర్లు అభినందించారు.



# భాజపా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**తరిగొప్పుల, మే 23 ప్రభాతవార్త :**
బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపుకోసం పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, బూత్ కోఆర్డినేటర్ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య ఆధ్వర్యంలో గురువారం తరిగొప్పుల, అంకుషాపూర్, సోలిపూర్ గ్రామాల్లో గ్రాడ్యుయేట్ పట్టభద్రులను కలిసి 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కొనేరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# పట్టా పాసుపుస్తకాలు ఇప్పించాలని కలెక్టరేట్ ముందు ధర్నా



**జనగామ టౌన్, మే 23 ప్రభాతవార్త :**
భూమిపై క్రాప్‌లోన్‌పెండింగ్‌లో ఉండగా ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా అక్రమంగా చేసిన పట్టాను రద్దుచేసి తన భూమిపై తనకు పట్టాపాసుపుస్తకాలు ఇప్పించాలని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన సంఘటన గురువారం జరిగింది. బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. జనగామజిల్లా చిల్పూర్ గ్రామానికి చెందిన బొల్ల రాజ్‌కుమార్‌కు తన తండ్రినుంచి వారసత్వంగా చిల్పూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 557లో 0-37గుంటల భూమి, 559/ఏ/1 లో 00-05గుంటలు, 562లో 00-22గుంటలు మొత్తం 1-24ఎకరాల వ్యవసాయ భూమి మా అమ్మనాన్నలు 1993, 1998సంవత్సరంలో కొనుగోలు చేశారని, కాగా, ఈ భూమి రాజ్‌కుమార్ తన భార్య అయిన బొల్ల స్వప్నను నమ్మి తన మీద నమ్మకంతో అమ్మా నాన్నలు ఆమె పేరుపై 2012లో పట్టా చేయించినట్లు తెలిపారు. కాగా, ఇటీవల గత మూడుసంవత్సరాల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండగా స్వప్న తన తల్లిదండ్రుల గ్రామంలో ఉంటుందని తెలిపారు. ఈనెల 18వ తేదీన స్వప్న తనపేరుపై ఉన్న వ్యవసాయ భూమిని భర్త, అత్త, మామలకు తెలియకుండానే తొట్టె సతీష్ అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. ఐతే తమకు మనస్పర్థాలు లేనప్పుడు 2019లో పట్టాదారు పాసుపుస్తకాలు చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్‌లో పెట్టి మా ఇంటి అవసరాల నిమిత్తం క్రాప్‌లోన్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ భూమిపై క్రాప్‌లోన్ పెండింగ్‌లో ఉండగా ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండానే చిల్పూర్ తహసీల్దార్ పట్టా చేశారని ఆరోపిస్తు అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బొల్ల రాజ్‌కుమార్ గురువారం అతడి కుటుంబ సభ్యులతో కలిసి జనగామ జిల్లా కలెక్టరేట్ మెయిన్ గేటుముందు బ్యానర్ పట్టుకొని ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా తన భూమిపై అక్రమ పట్టా రిజిస్ట్రేషన్ రద్దుచేసి తన భూమి తనకు పట్టా పాసుపుస్తకాలు ఇప్పించాల్సిందిగా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో ఘనంగా రథోత్సవ వేడుకలు



**పాలకుర్తి, మే 23 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ అధికారులు రథోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ అర్చకుల మంత్రోత్సవాల నడుమ ఉదయం 4గంటలకు ఉత్సవమూర్తులను రథముపైకి చేర్చి వివిధ రకాల పూలతో అలంకరించగా దేవుడి రథసేవకులు పద్మశాలీ కులస్తులు ఆలయం నుంచి రథమును తీసుకుని గుడివాడ చౌరస్తా నుంచి బొడ్రాయి మీదుగా రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి ఆలయం వరకు కన్నుల పండువంగా రథోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు మంగళహారతులతో తరలివచ్చి స్వామివారికి హారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు మత్తగజం నాగరాజు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమాన్ మాల ధరించిన భక్తులు ఉదయం 4గంటల నుంచే స్వామివారి ఆలయానికి చేరుకొని గిరిప్రదక్షిణ నిర్వహించి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# నిరుద్యోగుల కష్టం తెలిసిన వాడు తీన్మార్ మల్లన్న

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, మే 23, ప్రభాతవార్త*

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న నిరుద్యోగుల కష్టం తెలిసిన వాడని ఆయనను శాసన మండలికి పంపాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల్లో తనను ఎంతో కష్టపడి గెలిపించారని అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బలరామ్‌నాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడ్డారంటే ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న గెలుపు కోసం అందరు కష్టపడాలని కోరారు. పదేండ్ల కాలంలో రాష్ట్రం ఎంతో వెనుకబడిందన్నారు. యువకలకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఎంతో మంది పట్టభద్రులు ఉద్యోగాల కోసం ఇబ్బందులు పడ్డారన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రశ్నించే గంతుకగా పేరుపొందిన మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని జూన్ 4న ఇండియా కూటమి దేశంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ మేనిఫేస్టోను తప్పనిసరి అమలు చేస్తామని ఎమ్మెల్సీగా గెలిపిస్తే మల్లన్నకు అండగా ఉంటామని అన్నారు.

### పట్టభద్రులు పల్లి, బటానీ గాళ్ళు: తీన్మార్ మల్లన్న....



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటిఆర్ విద్యావంతులైన పట్టభద్రులను పల్లి, బటానీగాళ్ళు అంటూ అవమానపరిచారని ఆయనపై ఎలక్షన్ కమీషన్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట పద్మశాలి గార్డెన్‌లో పట్టభద్రుల ప్రచార సదస్సులో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ అనే వ్యక్తి ఎంతో స్వార్థ పరుడని తెలంగాణ కోసం ఉద్యమమే ఊపిరిగా ప్రాణాలు అర్పించిన యూనివర్సిటీ విద్యార్థులను అవమానించడం ఆయన అహంకారనికి నిదర్శనమన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి బిట్స్‌బిలానీ చదివాడని పట్టభద్రులైన విద్యావంతులను బటానీ గాళ్ళని అవహేళన చేయడం సరికాదని కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీల విద్యార్థులు తరిమికొడుతారన్నారు. పదేండ్ల కాలంలో కేసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం విఫలమైందని, తన కుటుంబంలో మాత్రం అందరికి రాజకీయ ఉద్యోగాలు మాత్రం సంపాదించి పెట్టుకున్నారన్నారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేశారని అవహేళనగా మాట్లాడటం సరికాదన్నారు. పేపర్ల లీకేజి, హైదరాబాద్ చుట్టు భూకబ్జాలు చేసిన రామారావు డ్రామాలు అందరికి తెలుసన్నారు. ఫోన్ టాపింగ్‌లో భార్య భర్తల సంబాషణ విని ఆనందపడే వ్యక్తి రామారావు అని ఎద్దేవ చేశారు. తండ్రిని అధికారం కోసం కాలుతో తన్ని తొంటి విరగగొట్టిన రామారావు డ్రామాలు అందరికి తెలుసన్నారు.



తనపై 56 కేసులు ఉన్నాయని ప్రచారం చేస్తున్న రామారావు, మీ చెల్లి కవిత ఎందుకు జైలుకు పోయిందో చెప్పడం లేదని ఎద్దేవ చేశారు. నిరుద్యోగ పట్ట భద్రులు అవకాశం ఇస్తే అసెంబ్లీలో అడుగు పెట్టి వారి సమస్యల సాధన కోసం నిత్యం కష్టపడి పనిచే స్తానని 27న జరిగే ఎన్నికల్లో తనకు మొద టి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి బలరామ్‌నాయక్, కాంగ్రెస్ నాయకుడు అనిల్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నల్లబెల్లి మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరిబాబు, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, నర్సంపేట సొసైటి చైర్మన్ రమణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

*నర్సంపేట, మే 23, ప్రభాతవార్త*



రైతులను మోసం చేసేవిధానాలకు పాల్పడితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నర్సంపేట వ్యవసాయ అధికారి టి.కృష్ణకుమార్ అన్నారు. వానాకాలానికి సంబంధించిన సీజన్ ప్రారంభమైనందున రైతులు విత్తనాలు కొనుగోలు చేయుటకు దుకాణంలోకి వస్తున్నందున డీలర్లు ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించి ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ విక్రయించినట్లు మా దృష్టికి వచ్చినచో సదరు డీలర్లపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సోదరులు తొందరపడి విత్తనాలు కొనులోలు చేసి పొడి దుక్కులో నాటి నష్టపోకుండా రుతుపవనాలు వచ్చిన తర్వాత సరిపడ వర్షాపాతం నమోదు అయిన తర్వాతనే విత్తుకోవాలని, ఆదికృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పంట కాలం అయిపోయే వరకు రసీదు, విత్తన సంచి భద్రపరుచుకోవాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా విత్తనాలు విక్రయించినా, డీలర్లు కృత్తిమ కొరత ఏర్పరిచినా, అధిక ధరలకు విక్రయించినా మీ యొక్క వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఖానాపురం, మే 23, ప్రభాతవార్త*



మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన రావుల వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి 1991-92వ సంవత్సరంలో పది పూర్తి చేసిన బాల్యమిత్రులు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. విక్కి, గిరిబాబు, ఆలూరి ప్రసాద్‌రెడ్డి, బండి వెంకటనారాయణ, లద్దలూరి కోటయ్య, కోరె సుధాకర్, కెవిన్ చారి, నారగోని రమేష్, మాందారం సాంబయ్య, తాళ్ల బిక్షపతి, వెంగళ వేణు, ధర్మోజు నరసింహచారి, మల్యాల మధూకర్‌రావు, బోను యశ్వంత్‌రెడ్డి, ఉడుగుల ఐలయ్య, కోదాటి రవీందర్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

*దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త*

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని వరంగల్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి డివైఎసిడివో సత్యవాణి అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో వేసవిలో నిర్వహించే శిక్షణా శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో భవిష్యత్‌లో మంచి మార్గం చూపిస్తుందన్నారు. క్రీడాకారులు సమయాన్ని వృదా చేయవద్దన్నారు. క్రీడాకారులపై ఆటపై దృష్టిపెట్టి అనుకున్న గమ్యాన్ని నెరవేర్చాలన్నారు. ఆటలతో శారీరక దారుఢ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి, ప్రిన్సిపాల్ సుధాకర్, కోచ్ ఇటుకాల దేవేందర్, రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌతమబుద్ధుని జన్మదినోత్సవం

*నెక్కొండ, మే 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో బుద్దిష్ట్ సొసైటి ఆఫ్ ఇండియా(బీఎస్ఐ) నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు గారె శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో గౌతమ బుద్దిని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గౌతమ బుద్దుని చిత్ర పటానికి పూలమాల అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను, భారతదేశంలో ఆయన కీర్తిని స్మరించుకున్నారు.బుద్దుని మార్గంలో నడిచి తన సిద్ధాంతాలను పాటించి పలువురికి ఆదర్శప్రాయులుగా నిలువాలని వారు కోరారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లాసహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు ఈదునూరి యాకోబు, సీనియర్ నాయకులు కొంగర సూర్యారావు, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దళితరత్న వడ్డూరి కుమారస్వామి, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు దళిత రత్న వడ్డూరి కుమారస్వామి, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు, దళిత రత్న తాటికాయల యాకయ్య, ఈదునూరి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతతో గెలిపించాలి

*నెక్కొండ, మే 23, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి డా.రవీందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ మారం రాములు అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు సంగాని సూరయ్య అధ్యక్షతన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక అయిన రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఆయన పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, బొల్లెబోయిన వీరస్వామి, ఈదునూరి యాకయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి, యూ. ప్రభాకర్, జుట్టుకొండ వేణు, జంపాల కేదారి, పోరాండ్ల శ్రీను,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

*నర్సంపేట, మే 23, ప్రభాతవార్త*



ఈ నెల 27వ తేదిన జరుగబోయే నల్గొండ, ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోసం 1, 14వ వార్డుల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి గోనె యువరాజ్, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్‌రెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, 14వ వార్డు అధ్యక్షులు నాయిని వేణుల ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ నాయకులు బీరం నాగిరెడ్డి, 148వ బూత్ కన్వీనర్ దేవోజు హేమంత్, 149వ బూత్ కన్వీనర్ బొల్లపెల్లి కమల్, 17వ వార్డు యూత్ అధ్యక్షులు పల్నాటి సందీప్, పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్రం మదు, పట్టణ యూత్ కార్యదర్శి బీరం అనంతరెడ్డి, ప్రశాంత్, మనుక గనేష్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త*

విత్తన డీలర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎరువుల విత్తనాల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను, రశీదు పుస్తకాలను స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వానాకాలం సీజన్ సమీపిస్తున్నందు మండలంలోని లైసెన్స్ కలిగినటువంటి విత్తన డీలర్లు తప్పనిసరిగా నాణ్యత ప్రమానాలు పాటించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి ఎరువుల, విత్తనాల సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎంఆర్‌పి రేటు కంటే ఎక్కువగా ధరకు విక్రయించినా నాసీ రకమైన విత్తనాలు అమ్మిన విడిగా విత్తనాలను రైతులకు అమ్మకాలు చేసినా, రైతులకు రసీదు ఇవ్వకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.షాపుల వద్ద ధరల పట్టిక స్టాక్ వివరాలు, వ్రాయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత తప్పకుండా రశీదులు ఇవ్వాలన్నారు.

# ఉపరితల గనులను పరిశీలించిన డైరెక్టర్‌లు

భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గనులు కేటికే ఓసీపీ 02, 03 గనులను గురువారం సింగరేణి డైరెక్టర్‌లు ఎన్‌వికె శ్రీనివాస్ (ఫా అండ్ ఆపరేషన్స్), జి వెంకటేశ్వర్‌రెడ్డి (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్‌తో కలసి పరిశీలించారు. మొదటగా వ్యూ పాయింట్ నుండి గనుల యొక్క ప్లాన్‌లను పరిశీలించి ఉపరితల గనులలో జరుగుతున్న పని విధానాలను, స్థితి గతులను మరియు యంత్రాల పనితీరును



తెలుసుకున్నారు. భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తగు ప్రణాళికలను సిద్ధం చేసుకుని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేసి ఉత్పత్తి ఉత్పాదకత పెంచి కంపనీ మనుగడకు తోడ్పాడు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, గనుల ప్రాజెక్టు ఆఫీసర్‌లు వెంకట్రామిరెడ్డి, బిక్షమయ్య, కుమారస్వామి, బిక్షమయ్య, రామక్రిష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## బీజేపీ అభ్యర్ధిని గెలిపించాలి

భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలువురు బీజేపీ నాయకులు కోరారు. పట్టణంలోని దేవి పంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార సమావేశంలో బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి, కన్నం యుగేందర్, వెన్నంపల్లి పాపయ్య, చందుపట్ల సునీల్‌రెడ్డి, బుర్ర రాజమౌళి గౌడ్ తదితరులు మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్రమోదిని ఆశీర్వదించి ఆయన బలపరచిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్, చీటర్ అని, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఇటీవల బీజేపీ నుండి బిఆర్‌ఎస్‌లో చేరారని వారు కేవలం రాజకీయ స్వలాభం కోసం ఆర్థికంగా సంపాదించుకోవటం కోసం రాజకీయ ఎదుగుదలకు పార్టీలు మారారని అన్నారు. ప్రేమేందర్‌రెడ్డి అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యల మీద పోరాటం చేసే వ్యక్తిగా గుర్తించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడిన ఏఎస్ఓలు

గణపురం, మే 23, ప్రభాతవార్త



గ్రామీణ స్థాయి అవగాహన కోసం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం నుండి శిక్షణ నిమిత్తం చెల్పూర్ గ్రామానికి విచ్చేసిన ఏఎస్ఓలు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ లు గురువారం నాడు వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయంలో అనుసరిస్తున్న విధానాలు, పథకాలు, సబ్సిడీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది రైతులు ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నారు. ఎంతమంది రైతులు ఏఏ పంటలు వేస్తున్నారు. అనే వివరాలను నమోదు చేసుకున్నారు. రైతుబంధు రైతు బీమా పథకాల గురించి తెలుసుకొని ఆశ్చర్యపోయారు. వ్యవసాయానికి విద్యుత్ ఉచితంగా ఇస్తున్నమని తెలుసుకొని ప్రశంసించారు. రైతు వేదికలు, రైతు కల్లాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రణయ్, పంచాయితీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్ లలో ఏ,బి,సి,డి వర్గీకరణ చేపట్టాలి

-తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్

-తెలంగాణ మేదరి(మహేంద్ర) సంఘం డిమాండ్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



స్థానిక సంస్థల బీసి రిజర్వేషన్లలో ఏ,బి,సి,డి వర్గీకరణ చేపట్టి పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ మేదరి (మహేంద్ర) సంఘం కోరుతున్నట్లు తెలిపారు. డిమాండ్ చేస్తున్న కులాలు రాష్ట్రంలో 129 బీసి కులాల గాను కేవలం 5,6 బిసి కులాలు మాత్రమే మొత్తం బీసి రిజర్వేషన్లను పొందుతున్నారని, సేవ, సంచార, మేదరి వంటి కులాల వారు 100 కులాలకు పైగా ఆయా తరగతుల ప్రజలు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలని డిమాండ్ చేసిన పరిష్కరించకుండానే ఎన్నికలు జరుగుతున్నాయని, అలా కాకుండా విద్యా, ఉద్యోగ రంగాలలో ఏ విధంగానైతే బీసి రిజర్వేషన్లు ఏ,బి,సి,డి వర్గీకరణ చేస్తూ అందిస్తున్నారో అదే విధంగా స్థానిక రాజకీయ బీసి రిజర్వేషన్లు కూడా వర్గీకరణ చేసి అన్ని వర్గాల కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించి సమన్యాయాన్ని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం డిమాండ్ చేస్తున్నది. గతస్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం ఉన్నాయని, 50 శాతం సీలింగ్ పేరుతో తగ్గించబడ్డ రిజర్వేషన్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో స్థానిక సంస్థల బీసి రిజర్వేషన్లు 44 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం డిమాండ్ చేస్తూ ఏబిసిడి వర్గీకరణ నిర్వహించే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

కాటారం, మే 23, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూ..భారత దేశంలో బౌద్ధంను ముందుకు తీసుకుపోయినది సామ్రాట్ అశోకుడు అయితే ఆధునిక భారతంలో డాక్టర్ అంబేద్కర్ అని, ఆయన ఒక్కమాటతో 1956 విజయదశమి రోజున 5 లక్షల మందితో, మరునాడు మూడు లక్షల మంది బౌద్ధం లోకి మారినారని చెప్పారు. భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంను డాక్టర్ అంబేద్కర్ బౌద్ధం నుండే సేకరించినట్లు చెప్పడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. బౌద్ధం శాంతిని బోధిస్తుంది. బౌద్ధం అహింస ను బోదిస్తుంది అందుకే ప్రపంచానికే భారత దేశం శాంతిని చెబుతుందని కిరణ్ అన్నారు. బుద్ధ జయంతి కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు, దయ్యం పోచయ్య, ఉమేష్, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ మాలదారులకు బిక్ష

భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో గురువారం మాలదారులకు ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు బిక్ష కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలో ఎంఎల్ఏ పూజలు నిర్వహించిన అనంతరం మాలదారులకు బిక్ష కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు రాకేష్‌రెడ్డి గెలుపునకై మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

నర్సంపేట, మే 23, ప్రభాతవార్త



పట్టభద్రులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి డా.రవీందర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం గోనే యువరాజ్, రాయిడి దుశ్యంత్‌రెడ్డిల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న నర్సంపేటలో జరిగిన గ్రాడ్యుయేట్స్ తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ నడుస్తుందన్నారు. పేద ఇంటి నుండి వచ్చిన రైతుబిడ్డ ఏనుగుల రాకేష్‌రెడ్డి కోసం మనమందరం కష్టపడి గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతును అడ్డుపెట్టుకొనిబ్లా క్ మేయిల్ చేస్తూ కోట్లు సంపాదించిన అవినీతిపరుడు తీన్మార్ మల్లన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, పట్టణ కార్యదర్శి వేసముద్దల శ్రీధర్‌రెడ్డి, పదవ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ నాయకులు బీరం నాగిరెడ్డి, 148 బూత్ కన్వీనర్ దేవోజు హేమంత్, 14వ వార్డు అధ్యక్షులు నాయిని వేణు, రెండో వార్డు అధ్యక్షులు పోతురాజు బాబు, 4వ వార్డు అధ్యక్షులు సంపంగి సాలయ్య, 24వ వార్డు అధ్యక్షులు పెరుమాండ్ల రవి, 149వ బూత్ కన్వీనర్ బోల్లపల్లి కమల్, పట్టణ యూత్ ప్రచార కార్యదర్శి బీరం అనంతరెడ్డి, 17వ వార్డు యూత్ అధ్యక్షులు పల్నాటి సందీప్, 22వ వార్డు యూత్ అధ్యక్షులు గోపగాని నాగరాజ్, చిప్ప శ్రావణ్, పెండెం సందీప్, 8వ వార్డు బాధ్యులు పాలడుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం

-సామూహిక సత్యనారాయణ వ్రతాలు మహా అన్నదానం

గణపురం, మే 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రసిద్దిగాంచిన కాకతీయుల కాలం నాటి దక్షిణముఖ అంజనేయస్వామి 52వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని దుగ్యాల అమృత, ఆగమరావు, దుగ్యాల స్వరూప వెంకటనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలతో పాటు హనుమాన్ మాల ధారణ భక్తులకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# డిఈవోపై చర్యలు తీసుకోవాలి

-హుస్సేన్‌నాయక్‌కు

## వినతిపత్రం అందజేసిన నాయకులు

మహబూబాబాద్,మే23,ప్రభాతవార్త

గిరిజన ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జాతీయ ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో సంబందిత వినతిప్రతాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్‌లో గిరిజన ఉద్యోగులు అత్యధికంగా ఉన్నారని అగ్రకులానికి చెందిన డిఈవో నిమ్మజాతికి చెందిన గిరిజన ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. జిల్లా విద్యాశాఖలో ఔట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న పార్వతిని కులంపేరుతో దూషిస్తూ విధుల నుండి తొలగించడం హేయమైన చర్య అన్నారు. గిరిజన మహిళ ఉద్యోగి పట్ల మానసికంగా వేదించినందున సుమోటోగా తీసుకొని ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసి సస్పెండ చేసి పార్వతిని వెంటనే విదుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్‌సేన రాష్ట్ర నాయకురాలు లకావత్ పద్మాబాయి, నాయకురాళ్లు భూక్య లక్ష్మీ, గుగులోతు దేవి, నీల తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయంకోసం ఇంటింటి ప్రచారం

బయ్యారం,మే23,ప్రభాతవార్త



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గణేష్ మాట్లాడుతూ మండలంలో 1253మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ఎమ్మెల్సీ అభ్యర్థి సమాజ సేవ కోసం పార్టీలో చేరారని ఉన్నత విద్యావంతుడని మన మధ్యనే ఉండే అరుదైన నాయకులు చట్టసభల్లో ప్రవేశించినట్లైతే లక్షల మంది నిరుద్యోగుల గళమై గర్జిస్తాడన్నారు. పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, యాకయ్య, నవీన్, ఉదయ్, లెనిన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతమబుద్దిని జయంతి వేడుకలు

-గిరిజన సామాజిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే23,ప్రభాతవార్త



ప్రపంచ మానవాళికి మార్గదర్శకుడైన గౌతమ బుద్దుని జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టుసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గౌతమబుద్దుని చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌతముడు శాంతిని, అహింసను ప్రేరేపించాడని తాను బోధించిన ధర్మంలో ప్రజ్ఞ,శీలం,కరుణ, మైత్రితో కులవివక్ష, అసమానతలను ఖండించాడన్నారు. కులరహిత సమాజం కోసం పునాదులు వేసిన మహనీయుడన్నారు. అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, దుడ్డెల రాంమూర్తి, బుర్ర శ్రీనివాస్, ఆనంద్, రమేష్, మోహన్, యాకయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, రామకృష్ణ, సాయిబాబా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

కురవి,మే23,ప్రభాతవార్త



రైతులకు పిచ్చిరొట్ట విత్తనాలను గురువారం పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరిరక్షణకై జిలుగు, పచ్చిరొట్ట, పిల్లి పెసర విత్తనాలు సబ్సిడిలో రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విత్తనాలు పంట దిగుబడికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. సబ్సిడి పోను 30కిజిల జిలుగు విత్తనాలకు రూ.1116, 20కేజిల పిల్లిపెసర విత్తనాలకు 1084 ధర ఉందని రైతులు ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ సీఈవో రాధాకృష్ణ, ఏఈవో పున్నమి, మండల రైతులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపునకు ఇంటింటి ప్రచారం

బయ్యారం,మే23,ప్రభాతవార్త



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై గురువారం మండలపార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్న నిరంతరం నిరుద్యోగుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. అతన్ని చట్టసభల్లోకి పంపిస్తే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, పాక్స్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, సుమన్, సంపత్, నర్సయ్య, శ్రీను, మీరాసార్, ఉపేందర్, జానీ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలి

దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త



ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటు పడాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి డా.రవీందర్ రావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పేదింటి నుండి వచ్చిన రైతుబిడ్డ రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి గ్రాడ్యుయేట్స్ పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిటిసి బండి జగన్నాథం, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మాజీ సొసైటి చైర్మన్ జనార్దన్‌రెడ్డి, గుండెకారి రంగారావు, నగనబోయిన తిరుపతి, అంబీరి రమేష్, ఒడ్డెపెల్లి కృష్ణ, ఐలిరెడ్డి, సంజీవరెడ్డి, మోహన్, సమ్మునాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బైరు రాజును ఓదార్చిన ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు

కేసముద్రం రూరల్,మే23,ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు రాజు మాతృమూర్తి బైరు పులమ్మ గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు వారి ఇంటికి వెళ్లి పూలమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, చుక్కల ఉదయ్‌చందర్, బండారు దయాకర్, నూకల వెంకటేశ్వర్లు, బానోత్ వెంకన్న, పబ్బతి సారంగం, పరిపూర్ణచారి, రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపియం మద్దతు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే23,ప్రభాతవార్త

ఈ నెల 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సిపియం పార్టీ మద్దతు ప్రకటించినట్లు సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై కృషిచేస్తామన్నారు. మల్లన్న ద్వారా నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అలువాల వీరయ్య, సీతారాం, రాజమౌళి, రామ్మూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటియుసి సమ్మెకు మద్దతు తెలిపిన జిల్లా ఎన్‌హెచ్‌ఎం

మహబూబాబాద్, మే23,ప్రభాతవార్త



గత రెండు నెలల నుండి ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు రావడం లేదని ఫలితంగా నేడు హైద్రాబాద్‌లో ఏఐటియుసి నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా డియంహెచ్‌వో అధికారి కళావతిబాయికి సంబందిత వినతిప్రతాన్ని అందజేశారు. హైద్రాబాద్‌లో జరిగే సభకు ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్మొద్దిన్, కార్యవర్గ సభ్యులు సంజీవనాయక్, రఘునాథ్, డాక్టర్ ఎల్.కరుణాకర్‌లు ఉన్నారు.

# నిజాయితీ గల పట్టభద్రున్ని ఎన్నుకోండి

ఉద్యమ నేత నీలం రాజ్ కిశోర్

పోచమ్మ మైదాన్, మే 23, ప్రభాతవార్త



నిజాయితీ గల పట్టభద్రున్ని ఎన్నుకోవాలని 23వ డివిజన్ ఇంఛార్జి తెలంగాణ ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్ అన్నారు. వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేంద్ర ఆదేశానుసారం 23వ డివిజన్ ఇంఛార్జి తెలంగాణ ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్ ఆధ్వర్యంలో గురవారం డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. 18వ బూత్‌లో పట్టభద్రులను కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి మచ్చలేని ప్రతిభావంతుడైన ఏనుగుల రాకేష్ రెడ్డి గురించి వివరిస్తూ అతనికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కన్వీనర్ కొత్తపల్లి వినయ్, ఆడుప రాజేష్, రాళ్లబండి రాకేష్, యువకులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి : మాజీ మంత్రి

### బ్లాక్ మెయిలర్ కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ



తొర్రూరు,మే 23,ప్రభాతవార్త

వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక విద్యావంతుడు రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని పట్టభద్రులు కోరుకుటున్నారని మాజీ మంత్రి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరిష్ రావు అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలోని పీఎస్ఆర్ పాఠశాల ఆవరణలో జరిగిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్ల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు,13 హామీలు వందరోజులల్లో అమలు చేస్తామని అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.మొదటి నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నిక జరిగినప్పుడల్లా మనమే గెలిచామని,మనమే గెలిచామని,బిట్స్ పిలానిలో గోల్డ్ మెడలిస్ట్ ఆయన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్‌కి ఒక విద్యావంతుడికి జరుగుతున్న పోటి అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆగస్టు 15 వరకు అమలు చేస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని మళ్ళీ ఉప ఎన్నికల్లో పోటి చేయనని సవాలు విసిరారు.ఉపాధ్యాయుల మీద లాఠీ చార్జ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు.చీ

అధికారంలోకి వచ్చి 5 నెలలు గడిచిన జాబ్ క్యాలెండర్,నిరోద్యోగ యువతకు నిరోద్యోగ భృతి,2 లక్షల ఉద్యోగాలు,ఉద్యోగులకు డిఎ,పిఆర్సి లు,ప్రమోషన్లు,బెనిఫిట్స్ ,మహిళలకు 2500,కళ్యాణలక్ష్మి తులం బంగారం ఇచ్చిన హామీలు ఎటుపోయాయని సూటిగా ప్రశ్నించారు.కావున పట్టభద్రులార విజ్ఞతతో ఆలోచించి ప్రశ్నించే వారిని ఎమ్మెల్సీ గా గెలిపిస్తారా?ప్రశంసించే వారిని గెలిపిస్తారా? ఆలోచించుకోవాలని సూచించారు.కావున కాంగ్రెస్ ఇచ్చే హామీలన్ని అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుకను నేను అవుతానని హామీలు అమలయ్యే వరకు గట్టిగా కొట్లాడుతానని పట్టభద్రులకు హామీ ఇచ్చారు.సన్న వడ్లకు మద్ధతు ధర ఇస్తారట మన తెలంగాణలో దొడ్డు వడ్లు ఎక్కువగా పండిస్తామని పండించిన రైతుల పరిస్థితి ఎంటని ఆయన ప్రశ్నించారు.గతంలో కేసిఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచిందని కస్తూర్భా ఉపాధ్యాయులకు అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ఒకసారి ఉద్యోగులు ఆలోచించాలని కోరారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటును సరఫరా చేసామని కానీ నేడు 14 గంటల కరెంటును కూడా ఇవ్వడం చేతగాని ప్రభుత్వమని అన్నారు.విద్యుత్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని వారికి అండగా బీఆర్ఎస్ ఉంటుందని హరీష్ రావు పేర్కొన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు నల్లధనం వెనుకకు తీసుకొస్తామని గొప్పలు చెప్పుకున్న బిజెపి ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వంలో పెట్రోల్,డిజిల్,గ్యాస్ ధరలు,దేశంలో పేదరికం పెరిగిపోయింది తప్ప ఆయన చేసిఆంది ఏమీ లేదని విమర్శించారు.కావున పట్టభద్రులు ఆలోచించి ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి,మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్,మధుసుదనాచారి,మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్,పెద్ది సుదర్శన్ రెడ్డి,నాయకులు లక్ష్మినరసింహరావు,మెట్టు శ్రీనివాస్,జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,గాంధీ నాయక్,అర్బన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి మండల అధ్యక్షులు సీతారములు,కౌన్సిలర్లు వివిధ మండలాల నాయకులు,పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ముదిరాజుల సంక్షేమానికి కృషిచేయాలి



నెల్లికుదురు, మే 23, ప్రభాతవార్త

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషిచేయాలని కోరుతు గురువారం మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ముదిరాజ్ నాయకులు మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌తో కలిసి శాశనమండలి డిప్యుటి చైర్మెన్ డా.బండ ప్రకాష్ మర్యాధ పూర్వకంగా కలుసుకుని,పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించినట్లు గ్రామ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నైనాల గ్రామంలో పెద్దమ్మగుడి నిర్మాణం,మండల కేంద్రంలో చేపల మార్కెట్‌లను ఏర్పాటు చేయాలనే అంశాలతో పలు అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు బత్తిని వెంకన్న, నారబోయిన వెంకన్న,తోట యాకయ్య, వీరస్వామి, గుట్టయ్య, అనీల్, సురేష్, మల్లయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల కోసం కొట్లాడిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : ఎమ్మెల్యే




తొర్రూరు,మే 23,ప్రభాతవార్త

గత ప్రభుత్వాన్ని పదునైన ప్రశ్నలతో ఎదురించి ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం కొట్లాడిన తీన్మార్ మల్లన్నను వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టితో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.గురువారం తొర్రూరులోని రామా ఉపేందర్ గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో కలిసి మాట్లాడారు.10 సంవత్సరాల నుండి యువత,మహిళల కోసం అన్ని వర్గాల కోసం న్యాయం జరగాలని గత ప్రభుత్వం చేసిన ఆరాచకాలపై పోరాటం చేసిన వ్యక్తి అని అని అన్నారు.ప్రశ్నించినందుకే మల్లన్నపై 70 కేసులు పెట్టారని అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేసి తీరుతుందని పేర్కొన్నారు.ప్రజల సమస్యల కోసం మీ వెంటే ఉంటానని పాలకుర్తి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్,స్టార్టప్ కంపేనీల ద్వార నియోజక వర్గంలో ఉద్యోగాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని పట్టభద్రులకు సూచించారు.కావున పట్టభద్రులు ఆలోచించి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..పాలకుర్తి గడ్డ పోరాటాల గడ్డ అని ఇక్కడి ప్రజలు దగాకోరు దయాకర్‌రావును తరిమి కొట్టి నియోజవర్గంలో మంచి సేవా గుణం కలిగిన ఝాన్సీ యశస్విని రెడ్డిలను గెలిపించారని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కొద్దిరోజులుగా నాపై విమర్శలు చేస్తున్న వారు డబ్బులు వసూలు చేసి బ్లాక్‌మేయిల్ చేసిండు అని మాటలు చెప్పేవారు నిరూపిస్తే తాను ఎన్నికల నుండి తప్పుకుంటానని సవాల్ విసరారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుందన్న నమ్మకం ప్రజలల్లో ఉందన్నారు.గత ప్రభుత్వంలో పరిక్ష పేపర్లను లీక్ చేసి వందల మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు.2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను విద్యార్థులు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నియోజకవర్గంలో 10 వేల మెజార్టీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి,నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పెదగాని సోమయ్య, హమ్యా నాయక్, నరేందర్ రెడ్డి, జాటోత్ నెహ్రునాయక్, తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యామ్‌సుందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, రమేష్, హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, జయప్రకాష్, వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు మద్దతివ్వాలి



నెల్లికుదురు, మే 23, ప్రభాతవార్త

వరంగల్..ఖమ్మం..నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్దిగా కాంగ్రెస్‌పార్టీతోపాటు వామపక్షాలు బలపర్చిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాదాన్యత ఓటువేసి గెలిపించాలని స్ధానిక వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు అండగా ఉన్నారని,రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును ఏశక్తులు ఆపలేవన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల ప్రచార బాగంలో నిర్వహించిన సమావేశంలో తీన్మార్ మల్లన్నను కలుసుకుని గెలుపును అకాంక్షిస్తూ పుష్పగుచ్చాన్ని అందచేసినట్లు తెలిపారు.

## అబద్ధపు హామీలతో రేవంత్‌రెడ్డి గద్దెనెక్కారు

ఇనుగుర్తి, మే 23, ప్రభాతవార్త

అబద్ధపు హామీలతో రేవంత్‌రెడ్డి గద్దెనెక్కారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో వరంగల్..ఖమ్మం..నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్దిగా బిఆర్ఎస్ పార్టీ తరుపున బరిలో ఉన్న ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపివ్వాలని కోరుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఎన్నికలప్పుడు వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి,ఇప్పుడు మాత్రం సన్నవడ్లకే బోనస్ ఇస్తామనడం ముమ్మాటికి కాంగ్రెస్‌వి బోగస్ మాటలే అన్నారు.ఇప్పటికైన యువత అర్దం చేసుకుని ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించుకోవల్సిన బాద్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్,మద్దెల సుధాకర్,చిర్రగొని



యాకమూర్తి,వీరు నాయక్,గందు నాగన్న,గాదుదుల రాజాలు,కూడకంటి మధు,దార్ల బాస్కర్,మహేందర్‌లతోపాటు వివిద గ్రామ పార్టీల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సిసెల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రమేష్

చిన్నగూడూరు,మే23,ప్రభాతవార్త

మండల ఎస్సి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కంచనపల్లి రమేష్ గురువారం నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ సెల్



అద్యక్షుడు రజినికాంత్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గండ్ల భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వెంకట్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, మేఘ్య, యాకన్న, శ్రీపాల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నే సమర్థుడు

*గూడూరు, మే 23, ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తన గళం వినిపిస్తూ గత పదేళ్ల బిఆర్ఎస్ నిరంకుశ, అప్రజాస్వామిక పాలనపై గళమెత్తిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్నే ఎమ్మెల్సీగా సమర్థుడు, అర్హుడని, విద్యావంతులు భారీ మెజారిటీతో ఆయనను ఈ ఎన్నికల్లో గెలిపించి శాసనమండలికి పంపించాలని పిసిసి ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్, ఎఐసిసి స్పోక్స్‌మన్ కత్తి వెంకటస్వామిలు అన్నారు. గూడూరులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి అప్పగిస్తే పదేళ్లలో అధికారం చెలాయించిన బిఆర్ఎస్‌పార్టీ అన్ని రకాలుగా దోచుకుందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా విద్యావంతులైన నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఉద్యోగాల కల్పనలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్రంలో 28 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు లేక మిగిలిపోయారన్నారు. రాష్టంలో అధికారం చెప్పటిన కొద్ది నెలల్లోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పారదర్శక పాలనను అందిస్తున్నదని 2 లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలండర్ ప్రకటించి ఇప్పటికే 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన ఉద్యోగ నియామకాలపై దృష్టి సారించనుందని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలకులుగా ఉన్న బిఆర్ఎస్, బిజెపిలకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కులేదని అన్నారు. సమర్థుడైన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, నాయకులు మేకల వీరన్న, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, శేఖర్‌రెడ్డి, కుమారస్వామి, యాకాంబరం, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా లక్ష్మీనారాయణుడి కళ్యాణం

*గూడూరు, మే 23, ప్రభాతవార్త*



గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్త జనం జై శ్రీమన్నారాయణ నామ స్మరణ మధ్య ఈ వేడుక ఆధ్యంతం అంత్యంత వైభవంగా కొనసాగింది. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కాగా గురువారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చక స్వాములు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో సుదర్శనయాగాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు స్వామి వారిని అమ్మవారిని పట్టణంలో సేవల ద్వారా ఊరేగించి ఆలయ ప్రాంగణంలో ఎదుర్కోళ్ల



కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచారి, ఆలయ అర్చకులు వేణుగోపాల స్వామిల ఆధ్వర్యంలో హన్మకొండ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకస్వాములు నంద్యాల అనంతశేషరాజన్, సముద్రాల గోపాలకృష్ణ, ఆరవెల్లి రామకృష్ణమాచారి, దాశరథి వంశీకృష్ణల వేద మంత్రోత్సరణల మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణోత్సవ వేడుకలో చైర్మన్‌తో పాటు అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి కాల్సాని వేణుమాధవరెడ్డిలతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, స్వామి వారి సేవాసమితి సభ్యులు, హనుమాన్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కళ్యాణోత్సవం సందర్భంగా స్థానిక దివంగత రావుల లక్ష్మారెడ్డి దంపతుల స్మారకార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కొనసాగింపులో భాగంగా ఈనెల 24న బండ్లు తిరుగుడ వేడుక ఘనంగా నిర్వహించనున్నారు.

# బ్లాక్‌మెయిల్ పీడా వదిలించుకోవాలని కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

## -మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*రఘునాథపల్లి, మే 23 ప్రభాతవార్త :*

విద్యావంతుడు అయిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపిద్దాం అని ఉవ్విళ్లూరుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో గ్రాడ్యుయేట్లతో నిర్వహించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఖిలాషాపురం గ్రామంలో 170గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయని, అందులో70మంది గ్రామంలో ఉంటే వందమంది దూరప్రాంతాల్లో ఉన్నారని, దూరప్రాంతాల్లోఉన్నవారినందరిని రప్పించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటువేయించాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్‌కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ అని, సోషల్ మీడియా వేదికగా చేసుకుని తాను ఒక ప్రశ్నించే గొంతుక అని చెప్పి ప్రజల్లోకి వెల్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని జోరుగా బ్లాక్ మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేశాడన్నారు. తాను చేసినటువంటి అక్రమాలు బ్లాక్‌మెయిల్ దందాలు అన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తున్నాం అన్నారు. ఇలాంటి వ్యక్తులకు బుద్ధిచెప్పాల్సిన అవసరం ప్రతీ గ్రాడ్యుయేట్ మీద ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షుడు రమేష్, వై.కుమార్, కె.శంకర్, వీరస్వామి, శ్రీహరి, శ్రీనివాస్, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త



గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారు

*గూడూరు, మే 23, ప్రభాతవార్త*

గూడూరు మండలంలోని మద్యం దుకాణాల్లో మద్యం అందుబాటులో ఉంచకుండా బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని బిజెపి మండల అధ్యక్షుడు గుండబోయిన మల్లేష్ ఆరోపించారు. ఈమేరకు గూడూరు ఎక్సైజ్ సిఐకి గురువారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరులోని మద్యం దుకాణాల్లో మద్యం, బీర్లు ఎక్కువగా స్టాక్ ఉంచకుండా బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, సిండికేట్‌గా మారి దుకాణాల్లో మద్యం దొరకకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల బెల్టు షాపుల్లో అధిక ధరలు పెట్టి మద్యం కొంటున్న వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిజాయితీ చాటుకున్న చికెన్‌షాప్ యజమానులు

*కేసముద్రం, మే 23, ప్రభాతవార్త*



కేసముద్రంలో చికెన్ దుకాణం నిర్వహిస్తున్న బనిశెట్టి వెంకటేష్ దంపతులు తమ నిజాయితి చాటుకొని పులువురి మన్ననలు పొందిన సంఘటన గురువారం జరిగింది. వీరు నిర్వహిస్తున్న చికెన్ దుకాణం వద్దకు వచ్చిన ఓ వినియోగదారుడు తిరిగి వెళుతున్న క్రమంలో దుకాణం సమీపంలో రోడ్డుపై తమ మనీ పర్సు పోగొట్టుకున్నారు. దుకాణం నుండి ఇంటికి వెళుతున్న వెంకటేష్ భార్య విజయ ఆ పర్సును గమనించి తీసి చూడగా అందులో రూ.5వేలు నగదు ఉన్నట్లు గుర్తించి వెంటనే భర్తకు ఈ విషయం తెలిపింది. దుకాణంలో ఉన్న సిసి కెమెరాల పుటేజ్‌లను పరిశీలించి ఆ పర్సు తమ దుకాణం వద్దకే వచ్చిన కస్టమర్‌దని గుర్తించి పర్సులో లభించిన వివరాల ఆధారంగా వారికి ఫోన్ చేసి పిలిపించి ఆ పర్సును, డబ్బును వారికి తిరిగి అందజేసారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు సమక్షంలో డబ్బును వారికి అందజేసారు. పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు అందిస్తున్న వెంకటేష్ దంపతులను పలువురు అభినందించారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

*జనగామ టౌన్, మే 23 ప్రభాతవార్త :*

మానసిక వేదనతో తాగుడుకు బానిసైన వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జనగామ రైల్వేస్టేషన్‌లో గురువారం జరిగింది. సంఘటనకు సంబంధించి జనగామ జీఆర్‌పీ హెచ్‌సీ ఆర్.రమణారెడ్డి, కానిస్టేబుల్ సిహెచ్.నరేష్ తెలిపిన వివరాల మేరకు... కాజీపేట శాంతినగర్‌కు చెందిన రౌతు దయాకర్(47) కాజీపేట లోకోషెడ్‌లో డీజిల్ మెకానిక్‌గా పనిచేసేవాడని, మానసిక వేదనతో తాగుడుకు బానిసై జనగామ రైల్వేస్టేషన్‌లో గురువారం కాజీపేట రైల్వే స్టేషన్‌వైపు వెళ్లే గూడ్స్ రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.



# ప్రతిపక్ష నాయకులకు గుణపాఠం చెప్పాలి

**-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

*మరిపెడ,మే23,ప్రభాతవార్త*



ఈ నెల 27న జరుగనున్న ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించి ప్రతిపక్ష నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగాలంటే తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేసే నిజాయితి గల వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు లేనిపోని నిందలు వేస్తున్నారని వారి మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవా చేశారు. పంద్రాగస్టు వరకు రెండులక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అతి తక్కువ కాలంలో ఆరు గ్యారెంటిలను అమలు చేయడంతో ప్రతిపక్షాలు ఓటర్లను ఓట్లు అడిగే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఆర్.రంగారెడ్డి, ఎంపి అభ్యర్థి బలరాంనాయక్, నూకల నరేష్‌రెడ్డి, రాంలాల్, రవీంద ర్‌రెడ్డి, తాజుద్దిన్, అజీజ్, విజయనాయక్, శ్రీపాల్‌రెడ్డి, అంబరీష తది తరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ నమోదు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం తనిఖీలు చేపట్టాలి...**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నకిలీ విత్తనాలు నియంత్రణ చర్యలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలి, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేదిత పురుగు మందులు విక్రయించోద్దని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లైతే అలాంటి వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిభందనల ప్రకారం నడుచుకోవాలని రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి రోజు జిల్లాలో ఏదో ఒక చోట ఫెర్టిలైజరు షాపులలో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి నివేదిక అందజేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలను కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నకిలి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందిచాలని తెలిపారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరగా చేసుకొని కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టించే అవకాశం ఉందని అక్రమంగా విత్తనాలు, ఎరువులు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు రశీదు తప్పకుండ ఇవ్వాలని రశీదులో రైతు పేరు, ఏ కంపనీ విత్తనాలు అనే విషయాలు తప్పకుండ రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని, పత్తి విత్తనాలు స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబందిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపించాలని రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. ఓ.ఎల్.ఏం.ఎస్ పోర్టల్ లో విత్తనాల వివరాలు ప్రతి నెల 5వ తేదిన స్టాక్ అమ్మకం వివరాలను నమోదు చేయాలని తెలిపారు. గత సంవత్సరం విత్తనాలు, పురుగు మందులు ఏవైన నిల్వలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**-జిల్లా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ...**

గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. మన జిల్లా మహారాష్ట్ర, ఛత్తీష్ ఘడ్ సరిహద్దు జిల్లా కావడంతో కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి రైతులకు తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అలాంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో కోతల విధిస్తే కఠిన చర్యలు

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, మే 22, ప్రభాతవార్త :*



రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ తో కలిసి వెంకటాపూర్ గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు, కొనుగోలు కేంద్రం నిర్వాహకుల వద్ద రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం లో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతులు లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అపోహలు నమ్మకూడదని జిల్లాలోని రైతులు పండించిన 100 శాతం ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు స్థానిక అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, స్థానిక తహసీల్దార్, ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పేరుతో ఫేక్ మెసేజ్‌లు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా కేంద్రంగా సామాన్యులతో పాటు ఉన్నతాధికారులనూ బురిడీ కొట్టిస్తున్నారు. ఫేక్ అకౌంట్లు సృష్టించి ఆర్థికంగా దోచుకుంటున్నారు. ఇందులో భాగంగా సైబర్ నేరగాళ్ల వరంగల్ కలెక్టర్ పీ.ప్రావీణ్య పేరుతో నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ ఓపెన్ చేసి డబ్బులు కావాలంటూ ఫేక్ మెసేజ్ పెట్టారు. దీంతో స్పందించిన కలెక్టర్ మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దని తెలిపారు. 94776414080 శ్రీలంక నంబర్‌లో సైబర్ నేరగాళ్లు ఫోన్ పే చేసి స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరు తున్నట్లు తెలిపారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొదని కలెక్టర్ సూచి ంచారు. ఇలాంటి మెసేజ్‌లు వస్తే ఆ అకౌంటను బ్లాక్ చేయాలన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



## వడ్డెర కాలనీవాసులకు వైద్య పరీక్షలు

*మహబూబాబాద్,మే23,ప్రభాతవార్త*



మున్సిపాలిటి పరిధిలోని ఇంద్రానగర్ సబ్‌సెంటర్, వడ్డెరకాలనీలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు గురువారం జిల్లా సెక్టార్ బర్న్ కంట్రోల్ ప్రొగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి విజయ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొనగా డాక్టర్ నర్మద వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 8.30గంటల నుండి 1గంట వరకు సూమరు 98మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింద న్నారు. ఈ యేడాది జనవరి నుండి నేటి వరకు వడ్డెరకాలనీలో నలుగురికి మలేరియా పాజిటివ్ రావడం వలన కాలనీవాసుల రక్త నమూనాలను సేక రించడం జరిగిందన్నారు. పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే వారికి చికిత్స చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ హెడ్యుకేటర్ పురు షోత్తం, ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రాజేందర్, లింగారెడ్డి, రవి, సిస్టర్లు దీన దయావతి, అశ్విని, ఆశాలు, కళా వతి, శారధ, మమత, మాధవి, మహేశ్వరి, విజయ, రాధాబాయి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,మే23,ప్రభాతవార్త*



అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపికైన అమ్మ ఆదర్శ పాటశాలలో మౌళిక వసతుల ఏర్పాట్లను స్కూల్స్ ప్రారంభాని కంటే ముందే పూర్తి చేయాల న్నారు. గూగుల్ షీట్ తయారుచేసి రోజువారి పనుల తీరుని పరిశీ లించాలన్నారు. జిల్లాలో ఎంపికైన 438పాఠశాలలకు గాను 432గ్రౌండింగ్ అయ్యా యని మిగతావి రెండురోజుల్లో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నర్మద, డిఈవో రామారావు, ఆయా మండలాల ఎంపిడివోలు, డిఈలు, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

**-మాజీ మంత్రి హరీష్‌రావు**

*మరిపెడ,మే23,ప్రభాతవార్త*



పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయ కుల మాటలు నమ్మొద్దని రాష్ట్ర మాజి మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రం లోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒ ఉద్ధసైనికుల్లా పనిచేయా లన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయా కర్‌రావు, సత్యవతిరాథోడ్, జెడ్పిచైర్‌పర్స న్ బిందు, ఎంఎల్‌ఏలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, అనిల్ కుమార్ జాదవ్, నవీన్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పిటిసి శారధ రవీందర్, ఎంపిపి అరుణ, రాంబాబు, సిందూర కుమారి, మహేందర్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.